KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి:1 సంచిక:16 సోమవారం, డిసెంబర్ 16, 2024 ఎడిటర్ : సందెపల్లి క్రాంతికుమార్ పేజీలు : 8 వెల : 3 రూ/-


## నేటి మాట



మండిన కొవ్వొత్తి
మనది కానట్లే
గడిచిన
కాలమూ
తిరిగిరాదు

# జమిలి బిల్లులపై కేంద్రం పీఛేముడ్

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందుకోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కానీ, ఇంతలోనే ఈ బిల్లులు విషయంలో మోదీ సర్కారు పునరాలోచనలో పడినట్టు తెలుస్తోంది. డిసెంబరు 16 నాటి లోక్‌సభ బిజినెస్ వ్యవహారాల జాబితా నుంచి వాటిని తొలగించారు. ప్రస్తుతం తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లుకు కనీసం దేశంలోని 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపాలన్న నిబంధన వర్తించదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాజ్యాంగాన్ని సవరించే అధికారం 368 ఆర్టికల్ ద్వారా పార్లమెంటుకు సంక్రమించిందని గుర్తు చేశాయి.



- వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులకు క్యాబినెట్ ఆమోదం
- డిసెంబరు 16న పార్లమెంట్ ముందుకు వస్తాయని ప్రకటన
- అనూహ్యంగా లోక్‌సభ బిజినెస్ జాబితా నుంచి తొలగింపు

**న్యూఢిల్లీ, క్రాంతి న్యూస్ :** ఒకే దేశం.. ఒకే ఎన్నిక బిల్లులపై కేంద్రంలోని మోదీ సర్కారు పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. తాజాగా లోక్‌సభ బిజినెస్ జాబితా నుంచి జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను తొలగించడమే ఇందుకు కారణం. వాస్తవానికి డిసెంబరు 16న లోక్‌సభ ముందుకు బిల్లులు తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఆ మేరకు లోక్‌సభ బిజినెస్ జాబితాలో కూడా వీటిని చేర్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లు పెడతారని కేంద్రం తెలిపింది కానీ.. తాజాగా, రివైజ్డ్ లోక్‌సభ బిజినెస్ జాబితాలో జమిలి ఎన్నికల బిల్లులు మాయమైనట్లు సమాచారం. ఈ నెల 20తో పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. ఈ పరిణామాలు నేపథ్యంలో.. గడువు ముగిసేలోగా ఈ శీతాకాల సమావేశాల్లో బిల్లులు ప్రవేశపెట్టడం

2లో..

## ప్రతీకారేచ్ఛతో పాలన
# రేవంత్ సర్కార్ Vs టాలీవుడ్




**హైదరాబాద్, క్రాంతి న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైక ముఖ్యంగా రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక టాలీవుడ్ పై పగ పట్టినట్టున్నాడు. ఏడాది పాలనలో టాలీవుడ్ ని టార్గెట్ చేసినట్టు అనిపిస్తుంది. మార్పు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనా విధానంలో ప్రతీకారేచ్ఛతో పాలన సాగిస్తునట్టు అనిపిస్తుంది. రేవంత్ సర్కార్ వర్సెస్ టాలీవుడ్ అన్నట్లుగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌తో మొదలైన వివాదాలు.. అల్లు అర్జున్ అరెస్టుతో పాటు బాలకృష్ణ ఇంటికి జీహెచ్ఎంసీ మార్కింగ్ వంటి ఘటనలు చర్చనీయాంశమయ్యాయి.

### నాగార్జున ఎన్ కన్వెన్షన్ నేలమట్టం

మొదటగా సీఎం రేవంత్ హైడ్రా ప్రవేశ పెట్టి అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించారు. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా అందరినీ ఒకేలా చూశారు. హైడ్రా పేరుతో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ హైడ్రా బాధితుల్లో సినీ ఇండస్ట్రీ నుంచి అక్కినేని నాగార్జున ఒకరు. మొదట్లోనే హైడ్రా పేరుతో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను నేలమట్టం చేసి సంచలనం సృష్టించారు. మాదాపూర్ లోని ఒక చెరువును కబ్జా చేసి నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమంగా నిర్మించారని హైడ్రా అధికారులు గుర్తించారు. దీంతో బుల్డోజర్‌ను మొదటిగా నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ పైకి పంపించి దాన్ని నేలమట్టం చేశారు. దీంతో నాగార్జున కోర్టు మెట్లు ఎక్కినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను కొందరు


2లో..

## ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు
# కవిత భూమిపూజ

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భూమిపూజ చేశారు.



## పాట ఉన్నంత కాలం
# గద్దర్ సజీవంగా ఉంటరు : హరీశ్‌రావు



తెలంగాణ ఉద్యమంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ పోరాటం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఉద్యమంలో ఆయన పాటలు ఎంతో ప్రత్యేకమని మాజీ మంత్రి చెప్పారు.

**హైదరాబాద్, క్రాంతి న్యూస్ :** పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్ధిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటమన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని

2లో..

# కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు



## చర్చకు సిద్ధమా: భట్టి విక్రమార్క

గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి ఇప్పటివరకూ రూ.66,722 కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మీరూ అప్పులు చేస్తున్నామని బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని అంటున్నారు, వాళ్ల దోచుకోటానికి అప్పులు చేస్తే తాము ప్రజల కష్టాలు తీర్చేందుకు అప్పులు చేస్తున్నామని ఆయన చెప్పారు.

**హైదరాబాద్, క్రాంతి న్యూస్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని భట్టి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో రూ.7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారని భట్టి ఆరోపించారు. వారి హయాంలో చేసిన అప్పులపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ భట్టి విక్రమార్క సవాల్ విసిరారు.

### పదేళ్లు దోచుకున్నారు..

గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి ఇప్పటివరకూ రూ.66,722 కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మీరూ అప్పులు చేస్తున్నామని బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని అంటున్నారు, వాళ్ల దోచుకోటానికి అప్పులు చేస్తే తాము ప్రజల కష్టాలు తీర్చేందుకు అప్పులు చేస్తున్నామని ఆయన చెప్పారు. పదేళ్లపాటు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు తమ ప్రభుత్వంపై నేడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లను పట్టించుకోలేదు

2లో..

## తెలంగాణలో భూమిలేని పేదలకు గుడ్ న్యూస్

### - 12 వేలు ఇచ్చేందుకు ముహూర్తం ఫిక్స్

తెలంగాణలో మరో పథకం అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. భూమి లేని నిరుపేద కూలీలకు ఏటా 12వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీన్ని ఈ నెల నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా భూమి లేని నిరుపేదకు పన్నెండు వేలు ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో ప్రకటించారు. ఏటా ఇచ్చే పన్నెండు వేల రూపాయలను

2లో..

# జైలుకు పంపిస్తారా? రేవంత్ పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, క్రాంతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం అన్నీ రంగాల్లో తిరోగమిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ పాలనలో పదేళ్ల పాటు రాష్ట్రం అద్భుతంగా పురోగమించిందని ఆయన గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం నేడు సీఎం రేవంత్ రెడ్డి అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి పాలన కలగలిసి రాష్ట్రం తిరోగమిస్తోందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.తెలంగాణ ఆర్థికాభివృద్ధి తెలిపేందుకు రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని కేటీఆర్ చెప్పారు. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాక ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లలో వృద్ధి కనిపిస్తుందని ఆయన చెప్పారు. కానీ తెలంగాణలో నేడు రిజిస్ట్రేషన్లు తగ్గి, ఆదాయం తిరోగమనంలో ఉందని ఆయన చెప్పుకొచ్చారు. పొరుగున ఉన్న ఐదు రాష్ట్రాలూ ఈ ఏడాది రవాణా శాఖ ఆదాయంలో 8 నుంచి 32 శాతం వృద్ధిని నమోదు చేశాయని కేటీఆర్ తెలిపారు. కానీ తెలంగాణ ఒక్కటే గతేడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేయడం రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందని మాజీ మంత్రి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకే పూర్తి సమయం కేటాయించారని ఆరోపించారు. అలాంటప్పుడు ఫలితాలు ఇలా కాక మరెలా ఉంటాయంటూ ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మానసికస్థితి రోజురోజుకూ దిగజారుతోందని మాజీ మంత్రి కేటీఆర్ చురకలు అంటించారు. బ్యాగు నిండా నోట్ల కట్టలతో పట్టుబడి జైలు జీవితం అనుభవించిన తర్వాత, అందరూ అదే అనుభవించాలనే ఉద్దేశంతో ఆయన ఉన్నారని కేటీఆర్ చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన పథకంపైన, తమ కంపెనీ కార్యకలాపాలపైన ఆ పథకం ప్రభావాన్ని వ్యక్తపరిచినందుకు ఎల్ అండ్ టీ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ని జైలుకు పంపిస్తానంటూ రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని కేటీఆర్ ఖండించారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన సంస్థల అధిపతులను జైలుకు పంపిస్తానంటూ ముఖ్యమంత్రి బెదిరింపులకు పాల్పడటం ఏంటని మాజీ మంత్రి ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో చేసిన వ్యాఖ్యలు దిగజారుతున్న ఆయన మానసిక స్థితికి అద్దం పడుతున్నట్లు కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇలాంటి నిర్లక్ష్యమైన వ్యాఖ్యలతో పరిశ్రమలకు ఆయన ఏ సందేశం పంపుతున్నారని ప్రశ్నించారు. ఇదేనా రాహుల్ గాంధీ దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి తమ పార్టీ ముఖ్యమంత్రులకు నేర్పించిన గొప్ప వ్యూహం అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

2లో..



చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదు

2లో..




మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపిన మోహన్ బాబు

8లో..



బాస్‌తో బన్నీ మీటింగ్.. ఈ అంశాలపై చర్చ

8లో..



జకీర్ హుస్సేన్ కన్నుమూత

2లో..



ఆ ఒక్క పని చేయండి, మీ బాధ్యత మాది

2లో..

# జమిలి బిల్లులపై కేంద్రం పీఛేముడ్

సందిగ్ధత నెలకొంది. పార్లమెంట్‌తో రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికల అమలు కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ ఆర్టికల్‌ను చేర్చాల్సి ఉంటుంది. పార్లమెంటు పదవీ కాలంలో మార్పు కోసం..ఆర్టికల్ 83ని, అసెంబ్లీల పదవీ కాలం సవరణకు..ఆర్టికల్ 172ని, ఎన్నికల నిబంధనల రూపకల్పన కోసం పార్లమెంటుకు అధికారం కల్పించే.. ఆర్టికల్ 327ను సవరించాల్సి ఉంటుంది. లోక్‌సభ, అసెంబ్లీలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని కేంద్ర క్యాబినెట్ ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈ నెల 12న ఆమోదం తెలిపింది. జమిలి ఎన్నికల బిల్లు ఆమోదం పొంది చట్టంగా మారితే.. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్లకు ఒకసారి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి. అప్పటి వరకు అధికారంలో కొనసాగాల్సిన ప్రభుత్వాలు ఏదైనా పరిస్థితుల్లో రద్దయినా... ఆయా అసెంబ్లీలు /లోక్‌సభకు మాత్రమే...ఐదేళ్లలో మిగిలి ఉన్న కాలం కోసమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ గడువు ముగిసిన తర్వాత అన్ని శాసనసభలు, లోక్‌సభతో పాటే ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లుకు కనీసం దేశంలోని 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపాలన్న నిబంధన వర్తించదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాజ్యాంగాన్ని సవరించే అధికారం 368 ఆర్టికల్ ద్వారా పార్లమెంటుకు సంక్రమించిందని గుర్తు చేశాయి.

# ప్రతీకారేచ్ఛతో పాలన రేవంత్ సర్కార్ Vs టాలీవుడ్

సమర్థించారు. సీఎం అంటే ఇలానే ఉండాలి అంటూ పొగడ్తలు కురిపించారు. ఇక హైడ్రాతో షాక్ తిన్న నాగార్జునకు కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు అక్కినేని కుటుంబంలో నిద్రలేని రాత్రులకు కారణం అయ్యాయి.

### అక్కినేని ఫ్యామిలీపై మంత్రి సురేఖ సంచలన ఆరోపణలు

నాగ చైతన్య – సమంత విడిపోవడానికి కేటీఆరే కారణం అంటూ మంత్రి సురేఖ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. గతంలో కేటీఆర్–నాగార్జున మధ్య ఒక డీలింగ్ కుదిరిందన్నారు. ఎన్ కన్వెన్షన్ జోలికి రాకుండా ఉండాలంటే సమంతను తన దగ్గరకు పంపాలని కేటీఆర్ నాగార్జునతో చెప్పారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో నాగార్జున.. సమంతను కేటీఆర్ దగ్గరకు పంపించే ప్రయత్నం చేశారని.. దీనికి ఒప్పుకోకపోవడంతోనే సమంతను ఇంటిలోనుంచి బయటకు పంపించేశారని మంత్రి సురేఖ ఘోరమైన ఆరోపణలు చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఒక మంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమంటూ సినీ ఇండస్ట్రీ ప్రముఖులు ఖండించారు. వెంటనే మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పాలంటూ పలువురు డిమాండ్ చేశారు. దీంతో సమంతకు.. మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పింది. మరోవైపు నాగార్జు, కేటీఆర్ వేరు వేరుగా ఆమెపై పరువునష్టం దావా వేశారు. ఒక మంత్రి స్థాయిలో ఉండి సురేఖ తన ఫ్యామిలీపై తీవ్ర ఆరోపణలు చేశారని నాగార్జున కోర్టులో ఆవేదన చెందారు. సమాజంలో తమ ఫ్యామిలీకి ఎంతో పరువు ప్రతిష్ట ఉందన్నారు. ఆమె వ్యాఖ్యలతో వాటికి భంగం కలిగిందని భావోద్వేగానికి గురయ్యారు. దీంతో కోర్టు ఆమెకు వార్నింగ్ ఇచ్చింది. ఇంకెప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయరాదని కోర్టు పేర్కొంది. మరోవైపు సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆమె ఆరోపణల వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

### ఎన్టీఆర్ 'దేవర' ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నో పర్మిషన్

దీని అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇండస్ట్రీలోని స్టార్ హీరో సినిమాకు భారీ షాక్ ఇచ్చింది. జూ. ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాకు ఊహించని దెబ్బ కొట్టింది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ ఊహించని రీతిలో రద్దయింది. ముందుగా ఈ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు పర్మిషన్ కోరితే ప్రభుత్వం నిరాకరించింది. దీంతో హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఈవెంట్ నిర్వహించగా జనం భారీగా తరలి రావడంతో హోటల్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. పోలీసులు తారక్ ఫ్యాన్స్‌పై లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో ప్రభుత్వం తీరుపై ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అల్లు అర్జున్‌పై కేసు నమోదు

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్స్‌లో భారీ ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ప్రీమియర్ చూసేందుకు బన్నీ రావడంతో ఫ్యాన్స్ అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో తొక్కిసలాట జరగగా.. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్ర గాయాలతో హాస్పిటల్ పాలయ్యాడు. దీంతో పోలీసులు అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగానే బన్నీని పోలీసులు రీసెంట్‌గా అరెస్టు చేశారు. అక్కడితో ఆగకుండా కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన నాంపల్లి కోర్టు బన్నీకి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో బన్నీని చంచల్ గూడ జైలుకు తరలించారు. అదే సమయంలో హైకోర్టు ఈ కేసును విచారించి బన్నీకి 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.
ఇక ఇలా వెళ్లి అలా వచ్చేస్తాడనుకున్న బన్నీకి అక్కడ కూడా షాక్ తగిలింది. కోర్టు ఆదేశాలు తమకు ఇంకా అందలేదని జైలు అధికారులు రాత్రంతా బన్నీని జైల్లోనే పెట్టారు. ఇది మరింత సంచలనం అయింది. రాత్రంతా బన్నీ జైల్లో కిందనే పడుకున్నడని వార్తలు వచ్చాయి. మరుసటి రోజు బన్నీ బయటకొచ్చాడు.

### బాలకృష్ణకు రేవంత్ సర్కార్ షాక్

సీఎం రేవంత్ రెడ్డి నెక్స్ట్ టార్గెట్ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్డు విస్తరణలో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ సమీపంలో ఉన్న బాలయ్య నివాసానికి ముంపు పొంచి ఉంది. ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 45లోని బాలకృష్ణ ఇంటికి 6 అడుగుల మేర జీహెచ్ఎంసీ అధికారులు మార్కింగ్ వేశారు. దీంతో బాలయ్య ఇంటికి సంబంధించి %+నవీజ% అధికారులు 6 అడుగుల మేర నేలమట్టం చేయనున్నారన్న ప్రచారం జోరుగా సగుతోంది. బాలకృష్ణ – సీఎం రేవంత్ రెడ్డి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ ఏడాది హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో సీఎం కాకముందు ఓ సినిమా ఫంక్షన్లోనూ బాలయ్యపై రేవంత్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో బాలయ్య విషయంలో రేవంత్ సర్కార్ వ్యవహారం ఎలా ఉండబోతుందనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది.

# చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదు

**అమరావతి** చంద్రబాబు ముఖ్యమంత్రిగా పరిపాలించిన ప్రతి సంవత్సరం కూడా రాష్ట్రంలో రెవెన్యూ లోటు కనిపించిందని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ఆయన 14 ఏళ్ల పాలనా కాలంలో ఒక్క ఏడాదైనా మిగులు ఆదాయం కనిపించిందా? మరి ఇంకెక్కడ సంపద సృష్టి? అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదని, సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదని తెలిపారు.

ఇప్పుడు విజన్–2047 డాక్యుమెంట్ ద్వారా ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు కట్టుకథ చెబుతున్నాడని మండిపడ్డారు. మామూలుగానే ఏ రాష్ట్రంలో అయినా కాలం గడిచే కొద్దీ ఆర్థిక వ్యవస్థ కొంచెం పెరుగుతుందని కానీ సంపద సృష్టి ఎప్పుడూ చేయని బాబు గారు మాత్రం, ఆ పెరుగుదల తన వల్లేనని చెప్పుకుంటుంటారని విమర్శించారు. సంపద సృష్టి అటుంచి ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి సంపదను ఆవిరి చేస్తుంటాడని వివరించారు. ప్రభుత్వంలో సృష్టించిన ఆస్తులను చంద్రబాబు తన వారికి అమ్మేసేందుకు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు.

పేదరిక నిర్మూలన అమలు కార్యక్రమాలన్నింటినీ తీసివేసి పేదలను మరింత పేదలుగా తయారుచేస్తున్నాడని మరి చంద్రబాబుకు విజన్ ఉందని ఎలా అనుకుంటారు? అంటూ జగన్ ధ్వజమెత్తారు. "విజన్–2047 పేరిట చంద్రబాబు మరోసారి పబ్లిసిటీ స్టంట్ కు దిగారు. ప్రజలను మాయచేయడానికి ఇదొక ఎత్తుగడ. 1998లో కూడా చంద్రబాబు ఇలాగే విజన్–2020 పేరిట డాక్యుమెంట్ తెచ్చారు. రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయం. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, పనుల కోసం వలసలు వెళ్లారు,
ఉపాధి లేక, ఉద్యోగాల్లేక ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. వీటన్నింటినీ దాచిపెట్టి చంద్రబాబు తన విజన్ కోసం నడిపించిన ప్రచారం అంతా ఇంతా కాదు. అప్పటి స్విట్జర్లాండ్ ఆర్థికమంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సమయంలో ఇలా విజన్ డాక్యుమెంట్ల పేరిట అబద్ధాలు చెబితే మా దేశంలో అయితే జైలుకు గానీ, ఆసుపత్రికి గానీ పంపిస్తామని అన్నారు. చివరికి ప్రజలు కూడా ఆ డాక్యుమెంట్ ను వ్యతిరేకించారు. 2014లోనూ చంద్రబాబు విజన్–2029 అన్నారు, అది కూడా ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయింది" అని జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మేరకు భారీ ట్వీట్ చేశారు.

## ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు

# కవిత భూమిపూజ

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి వచ్చిన కవితకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్‌లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని.. ధైర్యాన్ని నింపిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని ప్రకటించారు.

### కస్తూర్బా పాఠశాల సందర్శన

సారంగాపూర్‌లోని కస్తూర్బా పాఠశాలను కవిత సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలకు పెంచిన డైట్‌చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారన్నారు. పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు. సర్వశిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

### సంజయ్ పార్టీ మారినా ప్రజలు కేసీఆర్‌తోనే..

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన కవిత స్పందించారు. సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్‌తో బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్‌ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాట ఉన్నంత కాలం

## గద్దర్ సజీవంగా ఉంటరు : హరీశ్‌రావు

సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు. చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉద్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు. గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత్త ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్ధిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.

# జకీర్ హుస్సేన్ కన్నుమూత



**వాషింగ్టన్** ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్(73) ఆదివారం కన్నుమూశారు. అంతకుముందు అనారోగ్య కారణాలతో ఆయన అమెరికాలోని ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. చాలా ఏళ్ల క్రితమే అమెరికాకు వెళ్లిన జకీర్ హుస్సేన్ అక్కడే స్థిరపడ్డారు. 'గత వారం రోజులుగా హృదయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రిలో చేర్పించాం. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యంపై మేమందరం తీవ్ర ఆందోళనతో ఉన్నాం' అని జాకీర్ హుస్సేన్ స్నేహితుడు, ఫ్లూటిస్ట్ రాకేశ్ చౌరాసియా అంతకుముందు తెలిపారు. కాగా, జాకీర్‌కు రక్తపోటు సమస్య ఉన్నట్లు సమాచారం. 9 మార్చి 1951న ముంబైలో జన్మించిన జకీర్ హుస్సేన్.. 2023లో పద్మవిభూషణ్, మూడు గ్రామీ అవార్డులతో సహా అనేక ప్రశంసలను అందుకున్న ప్రముఖ సంగీతకారుడు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ సంగీత ప్రయాణం చిన్న వయస్సులోనే ప్రారంభమైంది. కేవలం 11 సంవత్సరాల వయస్సులో, ఆయన తన మొదటి సంగీత కచేరీని అమెరికాలో ప్రదర్శించారు.జకీర్ హుస్సేన్ తొలి ఆల్బమ్, 'లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్,' 1973లో విడుదలైంది. జకీర్ హుస్సేన్ ప్రత్యేక ప్రతిభకు పేరుగాంచిన తవా, థాలీ వంటి వంటగది పాత్రలకు కూడా ఏదైనా చదునైన ఉపరితలాన్ని ఉపయోగించి లయల(సంగీతాన్ని)ను సృష్టిస్తారు. జాకీర్ హుస్సేన్ అల్లరక ఖురేషి 9 మార్చి 1951న భారతదేశంలోని ముంబైలో జన్మించారు . ఆయన మహిమ్‌లోని సెయింట్ మైఖేల్స్ ఉన్నత పాఠశాలలో చదివారు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కళాశాల నుంచి పట్టభద్రుడయ్యారు. హుస్సేన్ జార్జ్ హారిసన్ 1973 ఆల్బమ్ లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్, జాన్ హ్యాండీ 1973 ఆల్బమ్ హార్డ్ వర్క్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఆయన వాన్ మోరిసన్ 1979 ఆల్బమ్ ఇన్‌టు ది మ్యూజిక్ అండ్ ఎర్త్, విండ్ అండ్ ఫైర్ 1983 ఆల్బమ్ పవర్‌లైట్‌లో కూడా ప్రదర్శన ఇచ్చారు.

విలేకరులు కావలెను..
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com

## కేసీఆర్ పాలనలో

# రాష్ట్రాన్ని అప్పులపాలు

కాబట్టే నేడు అవి దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని భట్టి మండిపడ్డారు.

### అది కాకుండా రూ.30 వేల కోట్లు..

రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని డిప్యూటీ సీఎం చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రైతులు ధాన్యం పండించారని వాటిని కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు కడుతూనే మరో పక్క రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రైతు బీమా పదేళ్లపాటు కుట్టకుండా వదిలేశారని, తాము ప్రతి ఒక్క రైతుకూ బీమా కట్టినట్లు చెప్పుకొచ్చారు. రైతు రుణమాఫీ కాకుండా రూ.30 వేల కోట్లు ఇప్పటికి వరకూ ఖర్చు చేసినట్లు భట్టి వెల్లడించారు.

### విద్యుత్ బిల్లులు చెల్లించలేదు..!

రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రతి నెలా రూ.11,270 కోట్ల బిల్లులు కడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారని, నిబద్ధత కమిట్మెంట్‌తో తాము పని చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. డిసెంబర్ 28న భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు అందజేయబోతున్నట్లు భట్టి వెల్లడించారు. వారిలా గాలి మాటలు మాట్లాడి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తాము మాట్లాడమని అన్నారు. వారు తమ సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాసినంత మాత్రానా ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల కింద ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇవ్వబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

# తెలంగాణలో భూమిలేని పేదలకు గుడ్ న్యూస్

రెండు విడతల్లో నిరుపేద ఖాతాల్లో వేస్తామని పేర్కొన్నారు. ఈ దఫా తొలి విడతగా ఆరు వేలు ఖాతాల్లో వేస్తామన్నారు. రైతు భరోసా డబ్బులపై కూడా డిప్యూటీ సీఎం క్లారిటీ ఇచ్చారు. సంక్రాంతి నుంచి రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు వేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఏ హామీ కూడా మర్చిపోలేదని అన్నారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలపై మరింత శ్రద్ధ పెట్టి పని చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు రైతులకు వివిధ పథకాల ద్వారా 51 వేల కోట్లు ఖర్చు పెట్టామని వెల్లడించారు. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని పునరుద్ఘాటించారు. ఇలాంటి ప్రభుత్వంపై అనవసరమైన విమర్శలు చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. రాష్ట్రాభివృద్ధికి చేసిన మంచి పని ఒక్కటంటే ఒక్కటి కూడా లేదన్నారు. అప్పులు పాలు చేసి ఇప్పుడు మాత్రం ఆర్థిక వ్యవస్థపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఓవైపు ప్రజలసంక్షేమం చూసుకుంటూనే రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు మల్లు భట్టి విక్రమార్క. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని మరింతగా వృద్ధి చేసేందుకు వివిధ ప్రాంతాల్లో కొత్తగా విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# ఆ ఒక్క పని చేయండి, మీ బాధ్యత మాది

## – మావోయిస్ట్‌లకు అమిత్ షా ఆఫర్



**ఛత్తీస్‌గఢ్** కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో మావోయిస్టుల సమస్య లేకుండా చేయాలని కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎన్నోసార్లు మావోయిస్టులు లొంగిపోవాలని సూచించారు. ఇక ఇటీవల వరుసగా మావోయిస్టులను ఏరివేసేందుకు ఆపరేషన్లు జరుగుతుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న వరుస ఎదురుకాల్పుల ఘటనల్లో నక్సల్స్‌కు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. టాప్ కమాండర్లు సహా పదుల సంఖ్యలో మావోయిస్ట్‌లు నేలకొరిగారు. ఇక మావోయిస్టులు అనే పదం వినపడకుండా చేస్తామని కేంద్రమంత్రి అమిత్ షా ఇప్పటికే అనేక సార్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా ఆయన కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు ఒక కీలక సూచన చేశారు.అడవుల్లో ఉన్న మావోయిస్ట్‌లు ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని కేంద్రమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో జరిగిన బస్తర్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగానే లొంగిపోవాలనుకునే మావోయిస్ట్‌లను కేంద్ర ప్రభుత్వం స్వాగతిస్తుందని చెప్పారు. ఆయుధాలు వీడండి. "లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరండి మీ పునరావాసం బాధ్యత మాది" అని అమిత్ షా సూచించారు. అయితే అలా కాకుండా ఎప్పటిలాగే ఉంటామని ఈ విజ్ఞప్తిని తిరస్కరిస్తే మాత్రం భద్రతా బలగాలతో కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగానే బస్తర్ జిల్లా పరిధిలో నిత్యం జరిగే మావోయిస్ట్ కార్యకలాపాల గురించి ప్రస్తావించిన అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బస్తర్ జిల్లాలో నక్సలిజం పూర్తిగా అంతం అయిపోతే ఇక్కడి ప్రకృతి అందాలను వీక్షించేందుకు కాశ్మీర్ కన్నా ఎక్కువ మంది పర్యాటకులు వస్తారని తెలిపారు. ఈ క్రమంలోనే 2026 మార్చి నాటికి భారత్‌ను మావోయిస్ట్ రహిత దేశంగా మారుస్తామని అమిత్ షా తేల్చి చెప్పారు. ఇక అదే సమయంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులపై అమిత్ షా కొనియాడారు. 2026 మార్చి 31వ తేదీ నాటికి నక్సల్ రహిత దేశంగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఛత్తీస్‌గఢ్ పోలీసులు కట్టుబడి ఉన్నారని ప్రశంసించారు. గతంలో ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మావోయిస్ట్‌లపై వేగంగా, కఠినంగా చర్యలు తీసుకోవడంలో తీవ్రంగా విఫలం అయిందని విమర్శించారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే నక్సల్స్‌పై చర్యలను వేగవంతం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలోనే 287 మంది మావోయిస్ట్‌లను భద్రతా బలగాలు మట్టుబెట్టగా దాదాపు వెయ్యిమందిని అరెస్ట్ చేసినట్లు గణాంకాలు వివరించారు. ఇక మరో 836 మంది నక్సల్స్ లొంగిపోయారని అమిత్ షా చెప్పారు.

# కోరిక తీర్చలేదని.. మహిళను హత్య చేసి మూడు ముక్కలుగా నరికిన వ్యక్తి



కోల్‌కతా: లైంగిక కోరిక తీర్చలేదన్న ఆగ్రహంతో ఒక వ్యక్తి మహిళను హత్య చేశాడు. ఆమె తల నరకడంతోపాటు మృతదేహాన్ని మూడు ముక్కలుగా కోశాడు. శరీర భాగాలను పలుచోట్ల పడేశాడు. తెగిన తలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో దర్యాప్తు చేసి చివరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం రీజెంట్ పార్క్ ప్రాంతంలో తెగిన మహిళ తల పాలిథిన్ బ్యాగ్‌లో ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే శనివారం చెరువు సమీపంలో మహిళ మొండెం, దిగువ భాగాన్ని పోలీసులు కనుగొన్నారు. కాగా, ఆ ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న 35 ఏళ్ల అతిఉర్ రెహమాన్ లస్కర్ నిందితుడిగా గుర్తించారు. సొంతూరుకు పారిపోయిన అతడ్ని అరెస్ట్ చేశారు. లస్కర్‌ను ప్రశ్నించగా లైంగిక కోరిక తీర్చనందుకు ఆ మహిళను హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు. మరోవైపు రెండేళ్ల కిందట భర్తను వీడిన 30 ఏళ్ల మహిళ కూలీగా పని చేస్తున్నదని పోలీసులు తెలిపారు. బావ వరుసైన లస్కర్‌తో కలిసి రోజూ పనికి వెళ్లేదని చెప్పారు. అయితే తన కోరిక తీర్చాలని అతడు వేధిస్తుండటంతో అతడి మొబైల్ నంబర్‌ను ఆమె బ్లాక్ చేసిందని అన్నారు. ఆ మహిళ తిరస్కరణ అతడికి కోపం తెప్పించిందని వెల్లడించారు. కాగా, డిసెంబర్ 12న గురువారం సాయంత్రం పని ముగిసిన తర్వాత నిర్మాణంలో ఉన్న భవనంలోకి రావాలని ఆ మహిళను లస్కర్ బలవంతం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అక్కడ ప్రతిఘటించిన ఆమె గొంతు నొక్కి హత్య చేశాడని చెప్పాడు. ఆ తర్వాత మహిళ తల నరకడంతోపాటు శరీరాన్ని మూడు భాగాలుగా కోసి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడని వివరించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని తింటే శక్తి, పోషకాలు రెండూ పొందవచ్చు.. రోజంతా చురుగ్గా ఉంటారు..!



నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా ఉదయం చాలా మంది సరిగ్గా ఆహారం తినడం లేదు. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా చేయని కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే రోజులో మనం ఉదయం తినే ఆహారం మన ఆరోగ్యంపై పాజిటివ్ ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను ఏది పడితే అది తినకూడదు. అలాగని చెప్పి పూర్తిగా మానేయకూడదు. రెండింట్లో ఏది చేసినా మన ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. కనుక ఉదయం ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌ను తినాల్సి ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాదు, రోజంతటికీ మనకు కావల్సిన పోషకాలను, శక్తిని అందిస్తుంది. ఉదయం మంచి బ్రేక్‌ఫాస్ట్‌ను తింటే మనం ఆ రోజంతా యాక్టివ్‌గా ఉంటాము. చురుగ్గా పనిచేస్తాము. కనుక ఉదయం తీసుకునే ఆహారంపై కచ్చితంగా శ్రద్ధ వహించాల్సి ఉంటుంది.

## - కోడిగుడ్లు..

ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో కోడిగుడ్లను తినడం వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఒక అధ్యయనం ప్రకారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ లో కోడిగుడ్లను తింటే కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆ రోజులో మిగిలిన సమయంలో తీసుకునే ఆహారం కూడా తగ్గుతుంది. దీని వల్ల శరీరానికి చేరే క్యాలరీలు తగ్గుతాయి. అలాగే రక్తంలో షుగర్, ఇన్సులిన్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయని వెల్లడైంది. గుడ్ల సొనలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కోడిగుడ్లు మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన ప్రోటీన్లతోపాటు ఇతర పోషకాలను కూడా అందజేస్తాయి. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో కోడిగుడ్లను తినడం మంచిది. దీంతో రోజంతా యాక్టివ్‌గా కూడా ఉండవచ్చు. చురుగ్గా పనిచేయవచ్చు. ఉత్సాహంగా ఉంటారు.

## ఓట్స్..

బ్రేక్‌ఫాస్ట్ తయారు చేసుకునే సమయం లేనప్పుడు ఓట్ మీల్‌కు ఓటెయ్యడం ఉత్తమం. దీన్ని చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు. అలాగే ఇది చాలా ఉత్తమమైన బ్రేక్‌ఫాస్ట్‌గా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఓట్స్‌లో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వును కరిగిస్తాయి. దీంతోపాటు రక్తపోటు, ఊబకాయం, గుండె సమస్యలు ఉన్నవారికి ఓట్స్ మంచి బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పవచ్చు. ఓట్ మీల్‌ను పాలతో కలుపుకుని తినడం లేదా ఉప్మాలాగా తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## నట్స్..

నట్స్ తినడానికి రుచిగా ఉండడమే కాదు, వాటి నుంచి శరీరానికి లభ్యమయ్యే పోషకాలు కూడా అధికంగానే ఉంటాయి. నట్స్‌లో క్యాలరీలు చాలా ఉన్నప్పటికీ కొవ్వు ఏమాత్రం రాదు. బరువు తగ్గడానికి నట్స్ చాలా ఉపయోగపడతాయి. వీటిల్లో మెగ్నిషియం, పొటాషియం లాంటి మినరల్స్ ఉంటాయి. ఇవి మనకు శక్తిని, పోషకాలను అందజేస్తాయి. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా నట్స్‌ను తీసుకుంటే మనకు ఎంతో మేలు చేస్తాయి. అలాగే అవిసె గింజలను కూడా తినవచ్చు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అవిసె గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. శరీరం ఇన్సులిన్‌ను ఉపయోగించుకునేలా చేస్తాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షణను అందిస్తాయి. కనుక అవిసె గింజలను రోజూ తినాలి.

## పండ్లు..

ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా పండ్లను తినడం వల్ల కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఇవి మనకు శక్తిని అందివ్వడమే కాదు పోషకాలను కూడా ఇస్తాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో పండ్లను తింటే రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. పండ్లలో ఎన్నో విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి కావల్సిన ఫైబర్‌ను సైతం అందిస్తాయి. దీంతో జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. బరువు తగ్గుతారు. అయితే ఉదయం ఏ పండ్లను పడితే ఆ పండ్లను తినకూడదు. ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు నిమ్మ జాతి పండ్లను తినరాదు. ఇతర ఏ పండ్లను అయినా సరే తినవచ్చు.
దీంతో ఆరోగ్యంగా ఉంటారు. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పలు రకాల ఆరోగ్యకరమైన ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# భార్యతో కలిసి ఆప్‌లో చేరిన.. బీజేపీ నేత రమేష్ పెహల్వాన్



న్యూఢిల్లీ: బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

# బావతో ప్రేమ వ్యవహారం.. పెళ్లైన నాలుగు రోజులకే భర్తను చంపిన మహిళ






అహ్మదాబాద్: ఒక మహిళకు తన బావతో ప్రేమ సంబంధం ఉంది. అయితే తల్లిదండ్రుల బలవంతంతో మరో వ్యక్తితో పెళ్లి జరిగింది. ఈ నేపథ్యంలో పెళ్లైన నాలుగు రోజులకే ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ సంఘటన జరిగింది. అహ్మదాబాద్‌కు చెందిన భావిక్‌కు, గాంధీనగర్‌కు చెందిన పాయల్‌తో ఇటీవల వివాహం జరిగింది. భార్యను తన ఇంటికి తీసుకువచ్చేందుకు శనివారం బైక్‌పై అత్తవారింటికి బయలుదేరాడు. కాగా, భావిక్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, ఇంటికి చేరకపోవడంతో అతడి తండ్రికి పాయల్ తండ్రి ఫోన్ చేశాడు. తమ ఇంటికే అతడు బయలుదేరినట్లు తెలిసి ఆ కుటుంబమంతా వెతికారు. ఒకచోట రోడ్డుపై పడి ఉన్న భావిక్ బైక్‌ను గుర్తించారు. అయితే వాహనంలో వచ్చిన వ్యక్తులు అతడి బైక్‌ను ఢీకొట్టి కిడ్నాప్ చేసినట్లు స్థానిక వ్యక్తి తెలిపాడు. దీంతో పాయల్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. మరోవైపు పెళ్లైన నాలుగు రోజులకే భావిక్ కిడ్నాప్ కావడంతో పాయల్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె మొబైల్ కాల్ డేటా పరిశీలించిన తర్వాత గట్టిగా ప్రశ్నించారు. దీంతో బావ కల్పేష్‌తో ప్రేమ వ్యవహారం ఉన్నట్లు పాయల్ తెలిపింది. తన తల్లిదండ్రులు భావిక్‌తో పెళ్లి చేయడంతో ప్రియుడితో చెప్పి కిడ్నాప్ చేయించి చంపించినట్లు చెప్పింది. కాగా, పాయల్ సమాచారంతో కల్పేష్ ఆచూకీని ట్రాక్ చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరితో కలిసి భావిక్‌ను కిడ్నాప్ చేసి, వాహనంలో గొంతునొక్కి హత్య చేసినట్లు అతడు తెలిపాడు. ఆ తర్వాత సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేసినట్లు చెప్పాడు. దీంతో భావిక్ మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు. కల్పేష్, మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పాయల్‌ను అదుపులోకి తీసుకున్నారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 2027లోనే ఎన్నికలు.. అందరూ సిద్ధంగా ఉండాలి

**- వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి**



అమరావతి : వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి జమిలి ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల్లో భాగంగా 2027లోనే ఎన్నికలు వస్తాయని, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ నగరంలో వైసీపీ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని, అసెంబ్లీ, ఎంపీ స్థానాలు పెరుగుతాయని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తారని వెల్లడించారు. గత ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓడిపోయామన్న ఆందోళన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఆరు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం 72 వేల కోట్లు అప్పు తెచ్చి సంక్షేమానికి 200 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, అరకు ఎంపీ తనూజ రాణి, వరుదు కల్యాణి, బుడి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ.. శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం



తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి దర్శనానికి 18 గంటలకు పైగా సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనం కోసం 22 కపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టైమ్‌స్లాటెడ్ దర్శనాల కోసం 9 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉండగా.. దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. నిన్న తిరుమల శ్రీవారిని 72,962 మంది భక్తులు దర్శించుకున్నారు. 30,645 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజులో 3.37 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

# కూలిన వేదిక.. నాయకులకు తప్పిన ప్రమాదం




అమరావతి : ఏపీలోని కాకినాడలో వేదిక కూలి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదు. కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్‌గా జనసేనకు చెందిన తుమ్మలబాబును ప్రభుత్వం నామినేట్ చేసింది. ఆదివారం పదవి ప్రమాణం స్వీకారం ఏర్పాటు సందర్భంగా అధికారులు వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదికపై చైర్మన్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకుడు. మాజీ మంత్రి యనమాల రామకృష్ణ , మరో నేత పంతం నానాజీతో పాటు పరిమితికి మించి వేదికపై వచ్చారు. దీంతో వేదిక ఒక్కసారిగా కూలిపోవడంతో అందరూ కింద పడ్డారు. వేదిక ఎత్తు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అనంతరం కింద పడ్డ నాయకులను సురక్షితంగా కాపాడారు. కొద్దిసేపు తరువాత ప్రమాణస్వీకారం యథావిధిగా కొనసాగింది.

# శ్రీశైలంలో మరోసారి కలకలం రేపిన చిరుత సంచారం




శ్రీశైలంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై కూర్చొని చిరుత కనిపించింది. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు ఒక్కసారిగా చిరుతను చూసి ఉలిక్కిపడ్డారు. మరికొందరు ప్రయాణికులు రోడ్డుపై కూర్చున్న చిరుతపులిని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. చిరుత సంచారం నేపథ్యంలో స్థానికులు, శ్రీశైలం క్షేత్రానికి వచ్చే భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు. శ్రీశైలంలో ఇటీవల చిరుత సంచారం ఎక్కువైంది. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్, ఏఈవో నివాసానికి సమీపంలో కూడా చిరుత కనిపించిందనే వార్తలు వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో భక్తులతో పాటు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ, దేవస్థానం ఉన్నతాధికారులు సూచించారు. స్థానికులు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దని సలహానిచ్చారు. మరోవైపు నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలోనూ చిరుత సంచరం కలకలం రేపుతోంది. గాజులపల్లి సమీపంలో స్థానికులకు చిరుత కనిపించింది. దీంతో వారు వెంటనే పోలీసు సమాచారం అందించారు. దీనిపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని.. అధికారులు బోను ఏర్పాటు చేసే వరకు స్థానికులు, యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు.

# అమెరికాలో ట్రక్ ఢీకొని.. తెనాలి యువతి దుర్మరణం

అమెరికాలో విషాదం నెలకొంది. టెన్నెసీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన యువతి దుర్మరణం చెందింది. వివరాల్లోకి వెళ్తే.. తెనాలికి చెందిన వ్యాపారి గణేశ్, రమాదేవి దంపతుల కుమార్తె నాగశ్రీవందన పరిమళ(26) ఉన్నత విద్యాభ్యాసానికి 2022 డిసెంబర్‌లో అమెరికా వెళ్లింది. అక్కడే టెన్నెసీ రాష్ట్రంలోని ఓ యూనివర్సిటీలో ఎంఎస్‌లో చేరింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆమె స్నేహితులతో కలిసి వెళ్తుండగా రాక్‌వుడ్ ఎవెన్యూ సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారును ఓ ట్రక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన పరిమళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఈ ప్రమాదంలో నికిత్, పవన్ అనే మరో ఇద్దరు తెలుగు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో పవన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా పరిమళ మృతదేహాన్ని అమెరికా నుంచి వీలైనంత తొందరగా తెనాలికి తీసుకొచ్చేందుకు తానా ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారని మృతురాలి బంధువులు వెల్లడించారు.

# బాక్స్ ఆఫ్ బోన్స్.. ఇప్పటికీ మిస్టరీగానే..!




అది 1992 మార్చి 30. అమెరికాలోని వ్యోమింగ్‌లోని థర్మోపోలిస్‌లో నివాసముంటున్న న్యూవెల్ సెషన్స్ ఇంట్లో ఉన్నట్టుండి గందరగోళం మొదలైంది. న్యూవెల్, అతడి స్నేహితులు కలసి.. ఓ పాత ట్రంకు పెట్టె తాళాన్ని పగలగొడుతున్నారు. గత ఆరేళ్లుగా అందులో ఏముందనే వారి కుతూహలం.. ఆ పనికి ఉసిగొల్పింది. తాళం ఊడింది. తలుపు తెరుచుకుంది. పాక్షికంగా కప్పిన ప్లాస్టిక్ కవర్‌ను తీసి చూస్తే.. అందులో ఒక బ్యాగ్.. ఆ బ్యాగ్‌లో ఓ మనిషి అస్థిపంజరం విడి భాగాలు ఉన్నాయి. అంతా షాక్. ఒక్కమాటలో చెప్పాలంటే గజగజా వణికిపోయారు. ఆ షాక్‌లోనే న్యూవెల్ భార్య డైసీ.. 'ఇప్పుడు ఏం చేద్దాం' అంది. 'గొయ్యి తవ్వి పూడ్చిపెట్టడం బెటర్' అన్నారంతా. అది మరింత నేరం కావచ్చని డైసీ హెచ్చరించింది. దాంతో న్యూవెల్.. ఆ ట్రంక్ పెట్టెను అక్కడ వదిలిపోయిన తన స్నేహితుడు గాబీ కోసం పరుగుతీశాడు.గాబీ ఎదురు పడగానే.. ట్రంక్ పెట్టె గురించి ఆరా తీసి.. అతడి హావభావాలను గమనించాలనుకున్నాడు. గాబీ 1986లో న్యూవెల్‌కి ఓ షెడ్‌ని అప్పగించాడు. వెళ్తూ వెళ్తూ కొన్ని వస్తువుల్ని అందులో వదిలేసి వెళ్లాడు. వాటిలో ట్రంకు పెట్టె ఒకటి. వదిలేసిన వస్తువుల్ని తీసుకెళ్లడానికి గాబీ చాలా సార్లు షెడ్‌కు వచ్చాడు కానీ..ఆ ట్రంక్ పెట్టెను తీసుకెళ్లే ప్రయత్నమైతే చెయ్యలేదు. 'ఎందుకు?' అని న్యూవెల్ అడగనూ లేదు. ఇప్పుడు గాబీని కలసిన న్యూవెల్.. 'షెడ్‌లో నువ్వు వదిలిపెట్టిన ట్రంక్ పెట్టె గుర్తుందా?' అని అడిగాడు. 'గుర్తుంది.. కానీ దాన్ని నేనెప్పుడూ తెరవలేదు. కొన్నప్పుడే దాని తాళంచెవి మిస్ అయ్యింది. డమ్మీ కీస్‌తో చాలా సార్లు ట్రై చేశా.. కానీ ఓపెన్ కాలేదు..' అంటూ ఎలాంటి తొణుకూ బెణుకూ లేకుండా సమాధానమిచ్చాడు గాబీ.అందులో మనిషి అస్థిపంజరం ఉందని న్యూవెల్ చెప్పగానే.. 'వేళాకోళాలు వద్దు బ్రదర్' అంటూ పెద్దగా నవ్వాడు గాబీ. తాను తమాషా చేయడం లేదని నమ్మించడానికి న్యూవెల్‌కి చాలా సమయమే పట్టింది. అయితే గాబీ సమాధానాల మీద న్యూవెల్‌కి నమ్మకం కుదరలేదు. వెంటనే న్యూవెల్.. జాన్ లమ్లీ అనే అధికారి సాయాన్ని కోరాడు. అతడి సమక్షంలోనే వివిధ పరీక్షల కోసం అస్థిపంజరం ల్యాబ్‌కి తరలింది. ఎడమ పుర్రెలో, ఎడమ భుజంలో బుల్లెట్స్ ఉన్నట్లు ఎక్స్‌రేలు తేల్చాయి. దాంతో పుర్రె ఆకారాన్ని బట్టి చనిపోయిన వ్యక్తి ఊహచిత్రాలను గీయించి .. విడుదల చేశారు పోలీసులు. దీనిపై పత్రికలు కూడా ప్రత్యేక శ్రద్ధచూపించాయి.లమ్లీ వెంటనే.. గాబీని కలసి, తన స్టైల్‌లో ప్రశ్నించాడు. అప్పుడు కూడా గాబీ తడబడలేదు. 'చాలా సార్లు పెట్టె ఓపెన్ చేయడానికి ప్రయత్నించాను. కానీ కుదర్లేదు. దాన్ని ఎక్కడ కొన్నానో గుర్తులేదు. కానీ.. అది 1973 నాటి పెట్టె' అని బదులిచ్చాడు. దాంతో వెంటనే లమ్లీ.. అస్థిపంజరాన్ని చెయెన్నేలోని వ్యోమింగ్ స్టేట్ క్రైమ్ ల్యాబ్‌కు అప్పగించాడు. అక్కడి ల్యాబ్ అధికారి శాండీ మేస్.. ఆ అస్థిపంజరం ఒక పురుషుడిదని, సుమారు 5.9 పొడవు ఉంటాడని తేల్చాడు. అప్పుడే దర్యాప్తు చేస్తున్న అధికారులకు.. గాబీ మిసిసిపీలో ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందింది. దాంతో ఈ హత్యకు గాబీకి కచ్చితంగా సంబంధం ఉందని తేలినా.. గాబీ లేకుండాపోవడంతో ట్రంక్ పెట్టె కేసుకు బ్రేక్ పడినట్టయింది.అప్పట్లో లయోవా వాసి షెల్లీ స్టాట్లర్(16), ఆమె తండ్రి ఈ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 'బహుశా ఆ అస్థిపంజరం మీ తాత జోసెఫ్ ముల్వానీది కావచ్చ'ని స్టాట్లర్ తండ్రి పదేపదే అనుమానించాడు. అయితే అప్పట్లో స్టాట్లర్ పెద్దగా పట్టించుకోలేదు. ఏళ్లు గడిచేకొద్ది.. స్టాట్లర్‌కు తన కుటుంబ చరిత్రపై ఆసక్తి పెరిగింది. ఒకసారి తన అమ్మమ్మ మేరీ అలైస్.. తన భర్త జోసెఫ్ ముల్వానీని తన కొడుకు జాన్ డేవిడ్ మోరిస్ చంపేసి ఉంటాడని బాధపడింది. తన తాత గురించి ఎన్నో ఎంక్వైరీలు చేసిన స్టాట్లర్‌కు 2017 వచ్చేసరికి.. ఆ అస్థిపంజరం తన తాత జోసెఫ్‌దేననే నమ్మకం బలపడింది. వెంటనే తన తల్లి కేథరిన్ డీఎన్ఏతో సరిచూడాలని అధికారులకు సిఫారసు చేసింది. అదే ఏడాది అక్టోబర్ 19న కేథరిన్ నుంచి డీఎన్ఏ నమూనా తీసుకున్నారు అధికారులు. అనుకున్నట్లే ఆ అస్థిపంజరం జోసెఫ్ ముల్వానీదే కావడంతో జాతీయస్థాయిలో ఈ కేసు మరోసారి వార్తలకు ఎక్కింది. జోసెఫ్ ముల్వానీ ఎవరో కాదు.1941 నాటి ఇల్లినాయిస్ నేషనల్ గార్డ్‌లోని 130వ పదాతిదళంలో సభ్యుడు. 2వ ప్రపంచ యుద్ధం సమయంలో పసిఫిక్ థియేటర్‌కి పోరాటయోధుడిగా వెళ్లాడు. తర్వాత కాలిఫోర్నియాలో రైల్‌రోడ్ వర్కర్ అయ్యాడు. మేరీ అలైస్‌ను వివాహం చేసుకున్నాడు. కేథరిన్, ఓఓ, పాట్రిక్ అనే ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. మరి మోరిస్ ఎవరు? మేరీ అలైస్ మొదటి భర్త కొడుకే జాన్ డేవిడ్ మోరిస్. 1963లో జోసెఫ్ లయోవాలో ఇల్లు కొని, అందులోకి కుటుంబంతో సహా మాకాం మార్చాడు. ఉన్నట్టుండి జోసెఫ్ అదృశ్యమయ్యాడు. అప్పుడే 16 ఏళ్ల మోరిస్.. జోసెఫ్‌ను హత్య చేసి పాతిపెట్టి ఉంటాడని, ఆ తర్వాత తవ్వి శరీరభాగాలను పెట్టెలో పెట్టి.. థర్మోపోలిస్ తీసుకుని వెళ్లి ఉంటాడని స్టాట్లర్ కుటుంబం భావించింది.ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. మోరిస్, గాబీ ఒక్కరే కావడం. మోరిస్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో చలామణీ అయ్యాడని దర్యాప్తులో తేలింది. దాంతో గాబీ ఆత్మహత్య కూడా ఒక డ్రామా కావచ్చనే అనుమానాలు బలపడ్డాయి. అయితే నిజం బయటపడక మునుపే.. న్యూవెల్(ట్రంక్ పెట్టె ఓపెన్ చేసిన వ్యక్తి) 2003న, 2009లో మేరీ అలైస్(జోసెఫ్ భార్య) కన్నుమూశారు. 2019 మార్చి 29న వ్యోమింగ్‌లోని బల్లార్డ్ ఫ్యునరల్ హోమ్‌లో జోసెఫ్ కుటుంబ సమక్షంలో పూర్తి సైనిక స్మారక లాంఛనాలతో గౌరవప్రదంగా జోసెఫ్ అంత్యక్రియలు జరిగాయి. మొత్తానికి ఈ కథలో గాబీ అలియాస్ మోరిస్ ఏమయ్యాడు? అసలు స్టెప్ ఫాదర్ అయిన జోసెఫ్‌ను ఎందుకు చంపాడు? అనేది మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది.

## ఇవి కూడా అల్జైమర్స్ లక్షణాలేనట!!



మామూలు మతిమరపునకు, అల్జైమర్స్‌కీ తేడా చాలామందికి తెలిసిందే. అయినా చెప్పుకోవాలంటే ఏదైనా ఒక వస్తువు ఎక్కడ పెట్టామో మరచిపోవడం మతిమరపు అయితే... అసలు ఆ వస్తువనేదొకటుంటుందనే కాన్సెప్ట్‌నే మరచిపోవడం అల్జైమర్స్. ఉదాహరణగా చెప్పాలంటే... కారు తాళాలను మరచిపోవడం మతిమరపైతే... అసలు కారు డ్రైవింగ్‌నే మరచిపోవడం అల్జైమర్స్ అనుకోవచ్చు. పెద్ద వయసు వచ్చాక చేసే ఆ ఐదు రకాల పనులు అల్జైమర్స్‌ను సూచిస్తాయంటున్నారు లాస్ ఏంజిలిస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా (యూఎస్‌సీ)కు చెందిన పరిశోధకులు. వారు చెప్పేదాన్నిబట్టి... కాస్త వయసు పైబడ్డాక చేసే పనులు వారిలో అల్జైమర్స్ వచ్చే సూచనలను పట్టి ఇస్తుంటాయని యూఎస్‌సీ అధ్యయనవేత్తలు చెబుతున్నారు. వాటిల్లో కొన్ని సూచనలివి...

1. దుస్తులు తొడుక్కోవడంలో శుభ్రత పాటించకపోవడం, బట్టలు నీట్‌గా ధరించకపోవడం... వీళు ౣ పొందిగ్గా కాకుండా నిర్లక్ష్యంగా, మురికిగా దుస్తులు తొడుక్కుంటుంటారు. 2. పార్కింగ్ చేస్తున్నప్పుడు వాహనాన్ని కుదురుగా కాకుండా... ఎలా పడితే అలా పార్కింగ్ చేస్తుంటారు. 3. మంచి ఆరోగ్యకరమైన హాస్యాన్నీ, మంచి అభిరుచితో ఉండే హ్యూమర్ ను కాకుండా... ఒకరు బాధిస్తుంటే ఇతరులు బాధపడుతుంటే చూసి ఆనందించే తరహా హాస్యాన్ని (బ్యాడ్ టేస్ట్ హ్యూమర్ ను / అపహాస్యాలను) ఇష్టపడుతుంటారు. 4. అందరి ముందూ మాట్లాడే సమయంలో పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం వంటివి చేస్తుంటారు. ఉదాహరణకు మాట్లాడే సమయంలో విచక్షణ పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం, పిల్లల ముందు మాట్లాడకుండా ఉండాల్సినవి కూడా మాట్లాడటం, వారి ముందర ఉచ్చరించకుండా ఉండాల్సిన అవాచ్యాలను, అశ్లీల పదాలను పలుకుతుంటారు.
5. అన్నింటికంటే ముఖ్యంగా ఇవ్వకూడని వారికి ఇష్టం వచ్చినంత పెద్దమొత్తంలో డబ్బులు ఇస్తుంటారు. ఇలా చేయడం ద్వారా కొన్ని సమస్యల్లోనూ చిక్కుకుంటుంటారు. కాబట్టి ఓ వయసు దాటక ఇవన్నీ అసంకల్పితంగానూ, చాలా ఎక్కువగానూ చేస్తూ ఉంటే... ఎందుకైనా మంచిది... ఒకసారి డాక్టర్ / న్యూరాలజిస్ట్‌కు చూపించడం చాలా మేలు చేసే అంశం.

## ఇవన్నీ కలిపి బోన్‌లెస్ చికెన్ ముక్కల్ని బొగ్గు మీద కాల్చి తింటే!

చికెన్ కర్రీ, చికెన్ బిర్యానీ బోర్ కొట్టాయా? అయితే బోన్‌లెస్ చికెన్ ముక్కలతో ఇలా ఇండోనేషియన్ వంటకాన్ని ఇంట్లోనే తయారు చేసుకోండి!ఇండోనేషియన్ సటే

**తయారీకి కావలసిన పదార్థాలు:**బోన్‌లెస్ చికెన్ ముక్కలు కేజీ,కబాబ్ స్టిక్స్ ఆరు (చల్లటి నీటిలో రెండు గంటలపాటు నానబెట్టుకోవాలి,కీరా ఒకటి, ఉల్లిపాయ ఒకటి,ఆయిల్ వేయించడానికి సరిపడా.

**మ్యారినేషన్ కోసం:**నూనె మూడు టేబుల్ స్పూన్లు,నిమ్మగడ్డి రెండు రెమ్మలు,వెల్లుల్లి రెబ్బలు రెండు,పసుపు రెండు టీస్పూన్లు,ధనియాల పొడి టీస్పూను,కారం టీస్పూను,ఉప్పు రుచికి సరిపడాతేనె రెండు టేబుల్ స్పూన్లు,

**తయారీ...:**చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి.. మ్యారినేషన్ కోసం తీసుకున్న పదార్థాలన్నీ వేసి కలిపి ఆరుగంటలపాటు నానబెట్టుకోవాల.నానిన చికెన్ ముక్కలను కబాబ్ స్టిక్స్‌కు గుచ్చి బొగ్గ మీద కాల్చాలి.

రెండు పక్కల కాలిన తరువాత కొద్దిగా ఆయిల్ రాసి మరో ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి.కీరా, ఉల్లిపాయ ముక్కలు, ఏదైనా సాస్‌తో వేడివేడిగా సర్వ్ చేసుకోవాలి.




బరువు తగ్గడానికి తీసుకునే ఆహార పానీయాల్లో గ్రీన్ టీ మెరుగ్గా పనిచేస్తుంది. గ్రీన్ టీ ఎంత పాపులర్ అంటే, 'డైట్' అనే పదాన్ని ప్రస్తావించినప్పుడు, గ్రీన్ టీ అందులో తప్పకుండా ఉంటుంది" అని న్యూట్రిషనిస్టులు, డాక్టర్లు చెబుతున్నారు.కామెల్లియా సినెన్సిస్ మొక్క నుండి తయారైన గ్రీన్ టీకి.. ఆకుపచ్చ రంగు కారణంగా దానికి ఆ పేరు వచ్చింది. యాంటీ ఆక్సిడెంట్ల పవర్‌హౌస్‌గా పేరు తెచ్చుకున్న గ్రీన్ టీ నిజంగా బరువు తగ్గడంలో ఎంతవరకూ సహాయపడుతుందో తెలుసుకుందాం?గ్రీన్ టీ వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. టైప్ 2 డయాబెటీస్ వచ్చే రిస్క్ తగ్గుతుందని ఈ పరిశోధనల వల్ల తెలుస్తోంది. దంతాల ఆరోగ్యానికి గ్రీన్ టీ బాగా పని చేస్తుంది. నోటి దుర్వాసన, దంతక్షయం, వివిధ రకాల చిగుళ్ళ వ్యాధులు కలిగించే బ్యాక్టీరియాని గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ నశింప చేస్తాయి. నోటి కాన్సర్ వచ్చే రిస్క్‌ని కూడా గ్రీన్ టీ తగ్గించగలదని తెలుస్తోంది.-బరువు తగ్గడానికి గ్రీన్ టీ పరోక్షంగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే వేడి లిక్విడ్ తాగడం వలన ఆహారం తీసుకోవాలనే కోరికను తగ్గిస్తుంది. అలా అని గ్రీన్ టీలో తేనెను అతిగా జోడించ కూడదు. -అలాగే మంచిది కదా అని గ్రీన్ టీని అతిగా తాగడం మంచిది

## గ్రీన్ టీ ఎంత మంచిది?
## నిజంగానే బరువు తగ్గుతారా?



# క్యాన్సర్ మందుతో గుండెపోటుకూ చికిత్సా!?



అదో క్యాన్సర్ మందు. కానీ ఓ పరిశోధనలో భాగంగా వాడినప్పుడు అది గుండెపోటునూ నివారించనన్నుట్లు తేలింది. కాకపోతే ప్రస్తుతం ఎలుకల మీద. అది మానవుల్లోనూ అదే తరహాలో పనిచేయనుందని నిర్ద్వంద్వంగా తేలడంతో భవిష్యత్తులో గుండెపోటునూ నివారించగలదనే ఆశాభావం శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. అదే జరిగితే భవిష్యత్తులో దాదాపుగా గుండెపోట్లు పూర్తిగా నివారితమయ్యే అవకాశం ఉంది. అదెలాగో చూద్దాం.'మైటోజెన్ యాక్టివేటెడ్ కైనేజ్ ఇన్హిబిటర్' అనేది ఒక ఎంజైమ్ వంటి జీవరసాయనం. దీన్నే సంక్షిప్తంగా 'ఎమ్ఈకే ఇన్హిబిటర్' పిలుస్తారు. ఇది మెలనోమా అనే చర్మ క్యాన్సర్, మలద్వార పెద్దపేగు క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్లలో ఓ ఔషధంగా ఉపయగపడుతుంది. ఈ క్యాన్సర్లకు గురైనప్పుడు... అవి విపరీతంగా, అసంఖ్యాకంగా పెరిగిపోయేందుకు కొన్ని రకాల హార్మోనులు దోహదం చేస్తుంటాయి. ఎమ్ఈకే ఇన్హిబిటర్... ఆ హార్మోన్లకు అడ్డుపడి... ఆ క్యాన్సర్ గడ్డలు పెరగకుండా చేస్తుంది. ఇలా క్యాన్సర్ గడ్డల పెరుగుదలను ఆపేసే ఇదే ఔషధం... ఇప్పుడు గుండెపోటునూ నివారిస్తుందని పరిశోధకులు ఆశిస్తున్నారు.

### గుండెపోటులో ఏం జరుగుతుంది?

### ఎందుకొస్తుంది?


గుండెకు కూడా రక్తం అవసరం. దాని ద్వారానే గుండె కండరానికి పోషకాలు, ఆక్సిజన్ అందుతుంటాయి. గుండె కండరానికి రక్తాన్ని సరఫరా చేసే ధమనులను 'కరొనరీ ఆర్టరీస్' అంటారు. వయసు పెరుగుతున్న కొద్దీ రక్తనాళాల్లో ఎంతోకొంత కొవ్వులు చేరుతుంటాయి. ఇలా చేరే కొవ్వులను 'ప్లాక్' అంటుంటారు. మిగతా రక్తనాళాల్లో ప్లాక్ చేరడం అంత త్వరగా అనర్థాలు కలిగించకపోవచ్చుగానీ... గుండె కండరానికి అవసరమైన రక్తం అందకపోతే అది చచ్చుబడిపోవడం వెంటనే ప్రారంభమవుతుంది. ఒకసారి చచ్చుబడిన కండరం మళ్లీ నార్మల్‌గా మారడం దాదాపుగా జరగదు. అలా కండరం చచ్చుబడిపోవడంతో గుండె నుంచి మిగతా అన్ని అవయవాలకూ రక్తప్రసరణ తగ్గిపోతుంది. ఫలితంగా మిగతా అన్ని అవయవాలూ (ముఖ్యంగా మెదడు) చచ్చుబడిపోతాయి. దాంతో మరణం సంభవిస్తుంది.

### శాస్త్రవేత్తలు ఏం చూశారంటే...?

ఇటీవల శాస్త్రవేత్తలు ఓ పరిశోధన నిర్వహించారు. కొన్ని ఆరోగ్యకరమైన ఎలుకలకు రెండు వారాల పాటు ప్రతిరోజూ ఆ మందును ఇంజెక్షన్‌తో ఇస్తూ పోయారు. అటు తర్వాత గుండె ప్రధాన గదుల పనితీరును నిశితంగా పరిశీలించారు. గుండె ఛాంబర్లలోకి ఎంత రక్తం వస్తోంది... అదంతా సమర్థంగా పంప్ అవుతోందా లేదా అన్న అంశాన్నీ జాగ్రత్తగా చూశారు. మందు ఇవ్వని ఎలుకల కంటే మందు వాడిన ఎలుకల్లో 7.7 ఎమ్ఎల్ రక్తం అదనంగా ప్రవహించడాన్ని గమనించారు.ఇంజెక్షన్ ఇవ్వని వాటిల్లో 16 ఎమ్ఎల్ తగ్గింది. అంతేకాదు... గుండెపోటుకు గురైన ఎలుకలకూ ఇదే మందు ఇచ్చి చూసినప్పుడు వాటిలో దాదాపు 90 శాతం ఎలుకలు మరో రెండు వారాలపాటు మామూలుగానే జీవించాయి. ఇవ్వని ఎలుకల్లో కేవలం 70 శాతమే రెండు వారాలు బతికాయి. ఈ ఫలితాలు పరిశోధకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేయడంతో పాటు మరిన్ని కొత్త పరిశోధనలకు దారులు తెరిచాయి. బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్ నిధులు అందించి, నిర్వహించిన ఈ పరిశోధనలో పాలు పంచుకున్న ప్రొఫెసర్ పావులో మదేదూ మాట్లాడుతూ... "ఈ ఫలితాలు మమ్మల్ని ఎంతగానో అబ్బురపరిచాయి.హార్ట్ అటాక్‌లో గుండె కండరానికి పోషకాలు అందక అది మరణిస్తుంది. కానీ ఈ మందు ఇవ్వడం వల్ల తగిన సమయంలోనే (విత్ ఇన్ ద క్రిటికల్ టైమ్) కొత్త రక్తనాళాలు పుట్టుకురావడం... గుండె కండరాన్ని చచ్చుబడనివ్వకుండా చేయడం జరిగాయి. మానవుల గుండె కండరాలపైనా ఇది అలాంటి ఫలితమే కలిగించనుందని మా ప్రాథమిక పరిశీలనలో వెల్లడయ్యింది" అని పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలన్నీ 'జర్నల్ ఆఫ్ క్లినికల్ ఇన్వెస్టిగేషన్' అనే ప్రముఖ మెడికల్ జర్నల్‌లో చోటుచేసుకున్నాయి. ఈ పరిశోధనల నేపథ్యంలో కొద్దిరోజుల్లో ఇదే తరహా పరిశోధనలను మానవులపైనా నిర్వహించేందుకు (హ్యూమన్ ట్రయల్స్‌కు) సన్నాహాలు జరుగుతున్నాయి.

### ఎమ్ఈకే ఇన్హిబిటర్ ఏం చేస్తుంది?

గుండెపోటు వచ్చిన వెంటనే 'ఎమ్ఈకే' ఇన్హిబిటర్ మందును ఇంజెక్షన్ రూపంలో బాధితులకు ఇవ్వగానే ఆరోగ్యకరమైన రీతిలో గుండెకు రక్తం సరఫరా జరగడం మొదలవుతుంది. దాంతో గుండెకండరం చచ్చుబడిపోదు. ఫలితంగా గుండెపోటు ప్రమాదం చాలావరకు తగ్గుతుంది.



### ఇదెలా జరుగుతుందంటే...

ఎమ్ఈకే ఇన్హిబిటర్స్ రక్తంలోకి ప్రవేశించగానే... రక్తనాళాల చుట్టూ అల్లుకుపోయి ఉండే 'పెరీసైట్స్' అనేమూలకణాలను 'రీ%--%ప్రోగ్రామింగ్' చేస్తాయి. దీని ఫలితంగా ఆరోగ్యకరమైన అనేక కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. దాంతో రక్తంలో కొవ్వు పేరుకోవడంతో మూసుకుపోయిన రక్తనాళాలే కాకుండా... రక్తప్రవాహం సాఫీగా జరగడానికి అనేక కొత్త కొత్త, ప్రత్యామ్నాయ రక్తనాళాలు ఉంటాయి. వీటి నుంచి ఎలాంటి అంతరాయం లేకుండా గుండె కండరానికి రక్తం సరఫరా అవుతూ ఉంటుంది. అలా గుండెపోటు నివారితమవుతుంది.

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

## - పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
## - సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
## - తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.



ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**


శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం **040- 29801040, 98485 40371**

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ





# బెంగళూరు టెకీ కేసులో కీలక పరిణామం..
# అతుల్ సుభాష్ భార్య, అత్త అరెస్టు



భార్య వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతుల్ సుభాష్ భార్య నిఖితా సింఘానియా, అత్త నిషా, బావమరిది అనురాగ్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. అతుల్ భార్య నిఖితాను హరియాణాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేయగా.. అత్త, బావమరిదిని ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో అదుపులోకి తీసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచి. జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. భార్య వేధింపుల కారణంగా బెంగళూరుకు చెందిన టెకీ అతుల్ సుభాష్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు అతను రాసిన 24 పేజీల సుదీర్ఘమైన లేఖ, 80 నిమిషాల వీడియో అందర్నీ కదిలించింది. సూసైడ్ నోట్‌లో తన భార్యతో కొనసాగుతున్న వైవాహిక బంధ వివాదం గురించి పేర్కొన్నాడు. భరణం కోసం తమ నాలుగేండ్ల కొడుకును తన భార్య తనపైకి అస్త్రంగా ప్రయోగించిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ కుటుంబ న్యాయస్థానంలో తనపై తన భార్య కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భరణం కోసం నెలకు రూ.2 లక్షల డిమాండ్ ప్రధానమైనవని వెల్లడించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, టెకీ ఆత్మహత్య నేపథ్యంలో 'మెన్‌టూ' అన్నది ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది. చట్టాలన్నీ మహిళలకు అనుకూలంగానే ఉన్నాయని నెటిజన్లు పోస్టులు పెట్టారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు ఉన్న ఐపీసీ సెక్షన్ 498ఏను దుర్వినియోగం చేయడంపై న్యాయస్థానాలు సైతం ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఈ క్రమంలోనే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అతుల్ భార్య, కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

ఆమె హేళన.. అతడి ఆత్మహత్య భార్య వేధింపులు భరించలేక బెంగళూరులో ఒక టెకీ ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించిన క్రమంలో తాను సహ జీవనం చేస్తున్న మహిళ నుంచి వేధింపులు, అవహేళనలు భరించలేక యూపీలోని నోయిడాలో నిరుద్యోగ యువకుడొకరు ఆత్మహత్య చేసుకున్నాడు.

# ఆమె హేళన.. అతడి ఆత్మహత్య



న్యూఢిల్లీ, : భార్య వేధింపులు భరించలేక బెంగళూరులో ఒక టెకీ ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించిన క్రమంలో తాను సహ జీవనం చేస్తున్న మహిళ నుంచి వేధింపులు, అవహేళనలు భరించలేక యూపీలోని నోయిడాలో నిరుద్యోగ యువకుడొకరు ఆత్మహత్య చేసుకున్నాడు. 'రోజంతా కూర్చుని ఇంట్లో తింటూ కూర్చోకపోతే ఏదైనా పని చూసుకోవచ్చు కదా' అని తనతో సహ జీవనం చేస్తున్న మహిళ నిత్యం ఈసడించేదని, దీంతో ఉద్యోగం దొరక్క, భాగస్వామి నుంచి అవహేళనలు, వెక్కిరింపుల వల్ల కలిగే తీవ్ర మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నానని ఆ యువకుడు పేర్కొన్నాడు. ఈ పరిస్థితికి తాను ఎవరినీ నిందించడం లేదని 27 ఏండ్ల మయాంక్ చాందేల్ తన ఆత్మహత్య నోట్‌లో పేర్కొన్నాడు. యూపీలోని జలాలబాద్‌కు చెందిన మయాంక్ ఒక యువతితో కలిసి చదువుకునే వాడు. తర్వాత వారి పరిచయం ప్రేమగా మారింది. ప్రైవేట్ కంపెనీలో పనిచేసే ఆమెతో అతను గత నాలుగేండ్లుగా సహజీవనం చేస్తున్నాడు. ఆ మహిళతో ఉంటున్న ఫ్లాట్‌లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

## తేనెటీగల దాడిలో డీఎస్పీకి తీవ్ర గాయాలు..
# ఆస్పత్రికి తరలింపు



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా బందోబస్తు కోసం ఆ ప్రాంతానికి వెళ్లిన పోలీసులపై తేనెటీగలు దాడి చేశాయి. ఆదివారం బాంబ్‌స్క్వాడ్ బృందం డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు పోలవరం స్పిల్‌వే గేట్ వద్ద తనిఖీ చేస్తుండగా తేనెటీగలు డీఎస్పీపై దాడి చేశాయి. దీంతో అతడికి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కాగా ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది.ఎన్నికల్లోనూ ప్రధాన హామీలో ఒక్కటైన పోలవరం జాతీయ ప్రాజెక్టు పోలవరానికి కేంద్రం అత్యధికంగా నిధులు ఇస్తుండడంతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకుంది.ప్రతి వారం ప్రాజెక్టును సందర్శిస్తానని అధికార పగ్గాలు చేపట్టిన చంద్రబాబు ఆరు నెలల కాలంలో రెండోసారి సోమవారం ప్రాజెక్టుకు వెళ్లనున్నారు. జనవరి 2 నుంచి ప్రారంభించబోయే కొత్త డయాఫ్రం వాల్ పనుల గురించి ప్రాజెక్టు వద్ద అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. 2016 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించింది.

## *60 నుంచి 70 శాతం కోకోతో తయారైన*
# చాక్లెట్లు, బచ్చలి కూర తిన్నారంటే!

ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడటం, కొందరు ఆకస్మాత్తుగా మృత్యువాత పడటాన్నీ చూస్తున్నాం, వింటున్నాం. గుండె ఆరోగ్యాన్ని పదికాలాలు పదిలంగా ఉంచుకోవాలంటే నిత్యం వ్యాయామం చేయడంతోపాటు సరైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. కొన్నిరకాల ఆహారాలు గుండె జబ్బులు వచ్చే అవకాశాలను పెంచుతాయి. కానీ కొన్ని మాత్రం గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో, దానిని ఎందుకు, ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.


**ఫైబర్ ఎక్కువగా ఉండాలి..** నిత్యం మనం తీసుకునే ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీంతో గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది.ఫైబర్ హైబీపీని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. దీంతో హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి.ఇవి ఉన్న ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి.దీంతో శరీరంలో వాపులు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి కనుక వాటిని తరచూ తినడం వల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**వెజిటేరియన్లు ఎలా?** ఇక వెజిటేరియన్లు నట్స్, సీడ్స్ తినడం ద్వారా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి.బాదంపప్పు, వాల్‌నట్స్ వంటి వాటిని నిత్యం గుప్పెడు మోతాదులో తింటే గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.వీటిల్లో ఉండే పోషకాలు గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి.నట్స్‌ను తినడం వల్ల అధిక బరువు తగ్గుతారు.

**అధిక బరువు తగ్గించుకుంటేనే..** అధికంగా బరువు ఉండడం వల్ల కూడా గుండె వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కనుక బరువును ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవాలి. అధికంగా బరువు ఉన్నవారు బరువు తగ్గే ప్రయత్నం చేయాలి. దీనివల్ల గుండె వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు.

**ప్రొటీన్ ఫుడ్ :** ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవటం మంచిది.చికెన్, ఫిష్ పప్పులు, ఫ్యాట్ తక్కువ ఉన్న పాలూ, పాల పదార్థాలూ, ఎగ్స్‌లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది.అదే విధంగా కూరగాయలూ, పండ్లలో విటమిన్స్, న్యూట్రియెంట్స్ లభిస్తాయి. వీటిలో కాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కూరగాయలూ, పండ్లూ వంటివి శాకాహారం లో ఉండే కొన్ని గుణాలు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్ రాకుండా చేస్తాయి.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించుకునేందుకు..** సాల్మన్ ఫిష్, ట్యూనా, హెర్రింగ్ లాంటి చేపలు గుండెకు ఆరోగ్యకరం. వీటిలో గుండె కొట్టుకోవడంలో తేడానీ, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడాన్నీ, ట్రై గ్లిజరైడ్స్‌నూ తగ్గించే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో ఎక్కువుంటాయి. వారానికి కనీసం రెండు సార్లయినా ఈ చేపలు తింటే బెటరని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫార్సు చేసింది. ఓట్ మీల్ తింటే మంచిది. పీచు పదార్థం ఉండే ఈ ఓట్ మీల్ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణకోశ మార్గంలో ఇది ఒక స్పాంజ్‌లా పనిచేసి, కొలెస్ట్రాల్‌ను నానిపోయేలా చేసి, రక్తంలో ఇంకిపోకుండా ఒంట్లో నుంచి తొలగిస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ లాంటి తృణధాన్యాలతో చేసినవి తిన్నా మంచిదే.స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీల లాంటివి తింటే, ఆ పండ్లలో ఉండే ఫైటోన్యూట్రియెంట్స్, పీచుపదార్థాలు రక్తనాళాల్ని వెడల్పు చేసి, గుండె పోటు వచ్చే అవకాశాలు తగ్గిస్తాయని ఒక పరిశోధనలో వెల్లడైంది.



**చాక్లెట్లు కూడా..** డార్క్ చాక్లెట్లు, అంటే కనీసం 60 నుంచి 70 శాతం కోకోతో తయారైన చాక్లెట్లు తింటే, అధిక రక్తపోటు, రక్తం ఊరిగే గట్టకట్టుకుపోవడం లాంటివి తగ్గుతాయి.అయితే, మామూలు మిల్క్ చాక్లెట్లు, క్యాండీ బార్‌ల వల్ల ఉపయోగం లేదు. అయితే వీటిని కూడా చాలా పరిమితంగా తీసుకోవాలి.

**వీటిని తీసుకుంటే..** విటమిన్ 'సి' ఎక్కువగా ఉండే బత్తాయిలు, కమలా పండ్ల లాంటి నిమ్మజాతి పండ్లు తినాలి. అయితే, ఈ పండ్ల రసాల్లో మళ్ళీ అతిగా పంచదార కలుపుకోకూడదు.సోయా పాలు, సోయా జున్ను (తోఫూ) తింటే ఒంటికి కావాల్సిన ప్రొటీన్లు వస్తాయి.అనారోగ్యకరమైన కొవ్వు, కొలెస్ట్రాల్ ఒంట్లో చేరవు. సోయా ప్రొటీన్లు ఒంట్లో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

**ఈ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో..** బంగాళదుంపలు అనగానే అతిగా పిండిపదార్థమని చాలామంది పక్కనపెడుతుంటారు. కానీ, అతిగా వేయించనంత వరకు బంగాళదుంపలు గుండెకు ప్రమాదకరం కావు. పొటాషియం ఎక్కువగా ఉండే వీటిలో ఫైబర్ ఉంటుంది.టొమాటోలలో కూడా గుండెకు ఆరోగ్యమిచ్చే పొటాషియం ఉంటుంది. ఇందులోని విటమిన్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. గుప్పెడన్ని నట్స్ అంటే బాదంపప్పు, అక్రోటు కాయలు (వాల్‌నట్స్), వేరుసెనగ లాంటివి తగు మోతాదులో తినాలి. వాటిలో చెడ్డ కొలెస్ట్రాల్‌ను తగ్గించే విటమిన్ 'ఇ' ఉంటుంది.బచ్చలి కూర లాంటి ఆకుకూరలు గుండెకు అదనపు బలం ఇస్తాయి.దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. రోజూ నిర్ణీత మోతాదులో కనీసం మూడు నెలల పైగా దానిమ్మ రసం తాగితే, గుండెకు రక్తప్రసారం బాగా మెరుగవుతుంది.దానిమ్మ పండు గుండె రక్తనాళాల్లో పేరుకుపోయే అడ్డంకులు (ప్లాక్స్)నూ శుభ్రం చేస్తాయి. యాపిల్ పండ్లు కూడా.అవిశె గింజలలో (ఫ్లాక్ సీడ్స్) పీచు, ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వాటిని రోజుకు 20 గ్రాములు తింటే మేలు.

# సవాలుగా మారుతున్నవృద్ధుల సంరక్షణ

దేశంలో వృద్ధుల జనాభా గణణీయంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వారు 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్య లను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తు న్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వారిలో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5) తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుంది. శరీర కండరాలు నీరసపడి పోతాయి. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. 65 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారు. ఈ వయసు వారు గుండె జబ్బు లు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు. 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు. సామాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు.

ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షిం చడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్థవంతంగా ఇవి అందజేయగలుగుతాయి. వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రం గా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే.

వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# కార్యకర్తల స్థానాన్ని ఆక్రమించిన వ్యూహకర్తలు

నేటి కార్పొరేట్ ప్రపంచానికి తగినట్టు రాజకీయ పార్టీలు మారుతున్నాయి. గతంలో పార్టీలోనే వ్యూహకర్తలు ఉండేవారు. పార్టీ విధానాలకు తగినట్టు ఎన్నికల్లో గెలుపు వ్యూహాలు రచించేవారు. అయితే ఇప్పుడు వారు మాత్రమే సరిపోతారని ఏ పార్టీ అనుకోవటంలేదు.. పదు నైన వ్యూహాల కోసం బయటి సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. దేశంలోని చాలా రాజకీయ పార్టీలు వ్యూహకర్తల్ని, వ్యూహ సంస్థల్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు వారి సేవ ల్ని పొందుతు న్నాయి. ఈ క్రమంలో పార్టీల పని తీరులో, నాయకుల వ్యవహార శైలిలో మార్పు స్పష్టంగా కనిపి స్తోంది. ముఖ్యంగా సామాన్య ప్రజలతోనే కాకుండా కార్యకర్తలతో భేటీలను నాయకులు తగ్గించు కోవటం ఒక ముఖ్యపరిణామం. ఫలితంగా పార్టీ కార్యకర్తల ద్వారా పబ్లిక్ మూడ్ తెలుసుకునే పద్ధతికి దూరమయ్యారు. దాంతో ప్రజలు ఏమనుకుంటున్నారో వారికి ప్రత్యక్షంగా తెలియటం లేదు. తమ వ్యూహకర్తలో, సంస్థలో ఇచ్చే సమాచారం మీదే వారు ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తమకు కలిసొచ్చే పరిస్థితుల కన్నా బెడిసికొట్టే సందర్భాలే ఎక్కువని తెలంగా ణ, ఏపీ ఎన్నికలు నిరూపించాయి.! పార్టీ టిక్కెట్లివ్వటం నుంచి ప్రచారాంశాలు, ప్రాధాన్యతలు, పదవులు, బాధ్యతల కేటాయింపు వరకు అన్నీ వ్యూహకర్తలు-సంస్థలు సర్వే జరిపి ఇచ్చే సమాచారం ఆధారంగా చేస్తున్నారు. ఒకోసారి సర్వే బూచి చూపి నాయకులతో తమ ఇష్టాయిష్టాలను అమలు చేయిస్తుంటారు. ఇక, పార్టీ గెలిస్తే తమవల్లే అంటారు...ఓడితే మాత్రం బాధ్యత వహించవు. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే, అది తమ క్రెడిట్‌గా చెప్పుకున్న ఐప్యాక్ ..2024లో అదే పార్టీ, 11 స్థానాలకు పడిపోయినపుడు ఓటమికి కూడా సమాన బాధ్యత వహించాలి కదా! కర్నాటకలో, తెలంగాణలో ఆనాడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు వాతావరణం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాయి. కానీ, అదంతా తాము నమ్ముకున్న వ్యూహకర్త గొప్పతనమనుకొని పార్టీ వ్యవస్థ మొత్తాన్ని ఆయన చెప్పుచేతల్లో పెట్టింది. ఫలితం..హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర పరాజ యం. కాబట్టి ప్రజాదరణ ఉండాలే తప్ప వ్యూహం పన్ని, ప్రభుత్వాధికారుల్ని బదిలీ చేసినట్టు అభ్యర్థులను అటు ఇటు మారిస్తే గెలవరు. రెండు వేల సంవత్సర మొదటి దశకం నుంచి ఈ అవలక్షణాలు మొదలయ్యాయి. పార్టీ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల- వృత్తుల నాయకుల మాటల్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోవడం లేదు, నేతలకు జనంతో సంపర్కం పోయింది. నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయ్ వంటి కేంద్ర నాయకులతో పాటు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ వంటి రాష్ట్ర నాయకులు వివిధ పద్ధతుల్లో జనంతో కలిసిపోయారు. ప్రజల మనోగతంపై పార్టీల స్థాయిలో మథనం జరిగేది. జనాభిప్రాయం తెలుసుకొని, అవసరాలు తీరుస్తూ వారి విశ్వాసం పొందడం



ద్వారా గెలవాలనే తలంపే క్రమంగా మరుగునపడుతోంది. పార్టీలు నియమించుకునే వ్యూహకర్తలు -సంస్థల్లోని అత్యధికులు మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారు. కనీసం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను కూడా సమీపంగా చూసి ఉండరు. ప్రజల్ని కేవలం ఓటర్లుగా, ఇంకా చెప్పాలంటే మార్కెట్‌గా చూసే వారి కంటికి రాజకీయ పార్టీ ఒక కమోడిటీగా మారింది. దానిని ఎలాగైనా కొనిపించటమే వారి పని! ఇక్కడ కొనపించటమంటే జనం తో ఓట్లేయించటం. ఈ పొలిటికల్ మార్కెటింగ్ ఎవరు బాగా చేస్తే వారే ఎన్నికల మార్కెట్లో నిలబడతారు. అందుకే, వారి నైపుణ్యాల అమ్ములపొది నుంచి స్కీంలు, రిబేట్లు, డిస్కౌంట్లు, ఆఫర్లు వచ్చాయి. నవరత్నాలయినా, గ్యారెంటీలయినా..వీటి మూలాలు ఈ వ్యూహకర్తల వ్యాపారపు మెదళ్ల నుంచి పుట్టినవే. ఇండియా షైనింగ్, నుంచి బై బై బాబు వరకు, ఇంటికో ఉద్యోగం నుంచి ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని వరకు, సబ్ కే సాత్ సబ్ కా వికాస్ నుంచి బాటింగేతో కాటింగే వరకు ప్రాసలతో కూడిన నినాదాల జోరంతా వ్యూహకర్తల చలువే! నినాదాలతో ప్రజల్ని అమాయ కులను చేసి తమ వైపుకు లాక్కోవాలనుకోవటానికి బదులు.. జనం అసలు ఏం కోరుకుంటున్నారో గ్రహించి, అవి తమ విధానాలుగా ప్రకటించే చొరవ రాజకీయ పార్టీల్లో ఉండాలి. కానీ దురదృష్ట వశత్తు ఇప్పుడు వాటిలో అది తగ్గుతోంది. రాజకీయం వ్యాపారం కాదు, సేవ అనే స్పృహ లోపిస్తోం ది. వ్యూహకర్తల ఎత్తులు-జిత్తుల కన్నా ప్రజల మనోభావాలే తమ రాజకీయ మనుగడను శాసిస్తాయ నే వాస్తవాన్ని పార్టీలు మరచిపోతున్నాయి. కార్యకర్తల్ని లక్ష్యపెట్టడం లేదు. రాజకీయ పార్టీలు ఒకప్పుడు సిద్ధాంతరీత్యా బలంగా ఉండేవి. విధానాలపై చర్చ, మేధో మథనానికి భేటీలు జరిగేవి. విధానపత్రాలు వెలువరించేది. ఎప్పటికప్పుడు శిక్షణా శిబిరాలుండేవి. 1995లో అధికార మార్పిడి తర్వాత సిఎం అయిన చంద్రబాబు, అటు ప్రజాక్షేత్రంలో నిరంతర కార్యక్రమాల్లో, ఇటు పార్టీ కార్యాలయంలో రోజూ సగటున రెండు, మూడు గంటలు గడిపేవారు.

అధికారంలో ఉన్నా, దాదాపు అన్ని ప్రధాన పార్టీలకూ కార్యక్రమాలుండేవి. అట్టడుగు స్థాయి సమావేశాలు, ఇంటింటికీ వెళ్లటం, ప్రతి మనిషినీ కలవడం వంటివి తరచూ జరిగేది. వీటన్నిటి ద్వారా ప్రజలతో రాజకీయ నాయకులకు ప్రత్యక్ష బంధం ఏర్పడేది. అది వారి ఆలోచనా విధానాన్ని, పాలనా పద్ధతుల్ని ప్రభావితం చేసేది. ఇప్పుడేమీ జరగట్లేదు, జరిగినా తూతూ మంత్రంగానే! కాలేజీలు, యూనివర్శిటీల్లో 'విద్యార్థి రాజకీయాల' ద్వారా యువతరం రాజకీయాల్లోకి వచ్చే మార్గమొకటి ఉండేది. అక్కడ్నుంచి యువనాయకుల్ని పార్టీలు ఎంపిక చేసుకునే 'క్యాంపస్ సెలక్షన్' ప్రక్రియ అమలయ్యేది. ఫలితంగా ప్రజలనాడి ప్రాధాన్యత తెలిసిన యువతరం రాజకీయాల్లో క్రమంగా ఎదిగేది. పార్టీల్లో ప్రతి ఎన్నిక తర్వాత గెలుపోటముల్ని అధ్యయనం చేసే సమీక్షలుండేవి. చంద్రబాబు 27కు పరిమితమైనప్పుడు గానీ, జగన్మోహన్ రెడ్డి 11కు దిగజారినప్పుడు గానీ, కెసిఆర్ ఆరుమాసాల్లో రెండు ఎన్నికల్లో ఘోరంగా ఓడినపుడు గానీ నిజాయితీ సమీక్షలే జరుగలేదు. ఇక తప్పొప్పులు ఎలా తెలుస్తాయి? పార్టీల బలహీనతలు తెలుసు కాబట్టే వ్యూహ సంస్థలు, వ్యూహకర్తలు వారిని తమ బుట్టలో వేసుకుంటున్నారు. వారి బంధం కొనసాగుతూనే ఉంటుంది!

# సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు కూడా..

రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విషయాలు వెల్లడించింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్టుతో రోజు రోజుకు ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరపరుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమ వుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమాచారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు. కంప్యూటర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులనూ లక్ష్యా లుగా చేసుకుంటున్న సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీలకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృంభణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిప్టో-టోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ప్రమేయం ఉందంటూ భాగ్యనగరంలో ఒక కుటుంబాన్ని బెదిరించిన సైబరాసురులు రూ.5.66 కోట్లు దోచేశారు. డిజిటల్ దొంగల చేతివాటానికి రాబోయే ఏడాదిలో భారతీయులు రూ.1.2 లక్షల కోట్లకు పైగా కోల్పోయే ప్రమాదముందని సైబర్ నేరాల సమన్వయ కేంద్రం అంచనా వేస్తోంది. 2033 నాటికి ఇండియా ఏటా లక్ష కోట్ల వరకు సైబర్ దాడుల పాలబడుతుందని, 2047 నాటికి అవి అంతకు 17 రెట్లకు ఎగబాకవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అడ్డుకోవడంలో అలసత్వం వహిస్తే- డిజిటల్ ఇండియాకు అది



శరాఘాతమవుతుంది! ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్న సైబర్ నేరగాళ్లను నిరోధించేందుకు దేశీయంగా నాలుగు శాతం కంపెనీలే సన్నద్ధంగా ఉంటున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్రమార్కులకు ఇదే అయాచిత వరమవు తోంది. వారివల్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టాలంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విషమిస్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే అయిదేళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండోలను సిద్ధం చేయాలని సంకల్పించింది. దాంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరకట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవుతున్నారు.

మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తున్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.

# ఇంటర్నెట్ వరం కావాలి, శాపం కాదు..!

మానవ పరిణామ క్రమంలో పాతరాతియుగం నుంచి నేటి నవ్య నానో డిజిటల్ యుగం వరకు జరిగిన శాస్త్రసాంకేతిక డిజిటల్ విప్లవంతో మానవాళి జీవనశైలిలో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో ప్రపంచమే కుగ్రామమై పోయింది. ఈ-మెయిల్, యూట్యూబ్, వాట్స్ యాప్, ఫేస్‌బుక్, గూగుల్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, మెసెంజర్ లాంటి సామాజిక మాధ్యమాలు మన నిత్యజీవితంలో భాగం అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ల వ్యవస్థను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచారాన్ని ఒకరి నుండి మరొకరికి చేర్చడాన్ని అంతర్జాలంగా చెప్పవచ్చు. ఇంటర్నెట్ లేదా ఇంటర్‌కనెక్టెడ్ నెట్‌వర్క్ వాడకుండా గంట గడవడం అసాధ్యంగా తోస్తున్నది. అరచేతిలో వైకుంఠం చూపే స్మార్ట్ ఫోన్ మానవ శరీరంలో ఒక శాశ్విత అంగమై కూర్చుంది. నేటి 'వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)'ను 1989లో 'టిమ్ బెర్నర్స్ - లీ'లు కనుగొన్నారు. వరల్డ్ వైడ్ వెబ్ మరియు అంతర్జాల (ఇంటర్నెట్) ప్రక్రియల ఆవిష్కరణల తరువాత గత 30 సంవత్సరాలుగా గ్రామీణం నుండి మహానగరాల వరకు, పల్లె గల్లీ నిరక్షరాస్యుడి నుంచి పట్టణ పట్టభద్ర మేధావి వరకు సాంకేతిక విప్లవ ఫలాలు అందడం అమిత ఆనందాన్ని కలిగిస్తున్నది. 29 అక్టోబర్ 1969 రోజున ప్రప్రథమంగా కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో 'చార్లీ క్లైన్ మరియు లియొనార్డ్ క్లీన్‌రాఖ్'ల చొరవతో తొలి ప్రయత్నంగా 'యల్' అండ్ 'ఓ' అనే 'లాగిన్' పదాన్ని ఎలక్ట్రానిక్ ఇంటర్నెట్ మెసేజ్ ద్వారా పంపించడం విజయవంతంగా జరిగింది. అంతర్జాల అద్భుత ఆవిష్కరణతో ప్రపంచవ్యాప్తంగా పలు ఆధునిక డిజిటల్ రంగ అనువర్తనాలు వ్యక్తి జీవితంలో పెను మార్పులకు దారి తీస్తున్నది. అంతర్జాల డిజిటల్ విప్లవ ప్రాధాన్యతను గమనించిన సాంకేతిక సమాజం 2005 నుండి ప్రతియేటా 29 అక్టోబర్ రోజున "అంతర్జాతీయ అంతర్జాల దినం (ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే)" పాటించడం జరుగుతున్నది. ప్రారంభంలో ఇంటర్నెట్‌ను 'ఆర్పనెట్'గా పిలిచేవారు. ప్రస్తుత రూపపు 'ఇంటర్నెట్'గా పిలువబడుతూ అసాధారణ విస్తరణతో 'ఇన్ఫర్‌మేషన్ సూపర్‌హైవే' స్థాయి రావడానికి అనేక మంది శాస్త్రజ్ఞులు, ప్రోగ్రామర్లు మరియు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల కృషి దాగి ఉందని గమనించాలి. ఇంటర్నెట్‌లో 'సర్ఫింగ్' అనే పదాన్ని 1992లో 'జీన్ ఆర్మర్ పోల్లీ (నెట్ మమ్ అని కూడా పిలుస్తారు)' ప్రవేశపట్టడం జరిగింది. గూగుల్ సహాయంతో ఒక ప్రశ్నకు కంప్యూటర్ 0.2 సెకన్‌లలో సమాధానం ఇస్తున్నది. అంతర్జాల సహాయంతో ఫేస్‌బుక్ సామాజిక మాధ్యమాన్ని 2004లో 'మార్క్ జుకెర్‌బర్గ్' కనిపెట్టడం జరిగింది. 1971లో 'రే టాంలిన్సన్' ప్రప్రథమ ఈ-మెయిల్ పంపడంతో ఆరంభమై, నేడు 3.6 బిలియన్ల ఈ-మెయిల్ అకౌంట్లతో రోజుకు 294 బిలియన్ల ఇంటర్నెట్ ఈ-మెయిల్స్ ప్రపంచవ్యాప్తంగా పంపించే స్థాయికి చేరింది. 1990లో మైక్రోసాఫ్ట్ విండోస్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, 1998లో గూగుల్, 2006లో ట్విట్టర్‌లు లాంటి అనేక యాప్‌లు వాడుకలోకి వచ్చాయి. 23 ఏప్రిల్ 2005న తొలి 'యూ ట్యూబ్' వీడియోను సాంకేతిక నిపుణుడు 'సాన్ డీగో జూ' అప్‌లోడ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ వాడడానికి 50 మిలియన్ హార్స్ పవర్ విద్యుత్తు అవసరం అవుతున్నది. ప్రస్తుతం గూగుల్‌ను 'కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్'గా పిలుస్తున్నారు. గూగుల్ పదానికి విస్తరణగా 'గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఓరియంటెడ్ గ్రూప్ లాంగ్వేజ్ ఆఫ్ ఎర్త్'ను వాడుతున్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబులు, కంప్యూటర్లు, లాప్‌లాప్‌లు, కెమెరాలు, టీవీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వైఫై సహాయంతో ఇంటర్నెట్ సౌకర్యాలను పొందడం వరంగా మారింది. నేడు విశ్వవ్యాప్తంగా ఒక బిలియన్ వెబ్‌సైట్లు వాడుకలో ఉన్నాయి. అంతర్జాల ఆధార కంపెనీలు మైక్రోసాఫ్ట్ 75 బిలియన్లు, ఆపిల్ 45 బిలియన్లు, ఫేస్‌బుక్ 44 బిలియన్లు, గూగుల్ 35 బిలియన్ల అమెరికన్ డాలర్ల బడా వ్యాపారం చేస్తున్నాయి. అంతర్జాలంతో ఎలక్ట్రానిక్ మెయిల్స్, పరిశోధనలు, డౌన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, గేమ్స్, ఈ-విద్య, స్నేహం, ప్రింట్ మీడియా, సామాజిక మాధ్యమాలు, విజ్ఞాన వినిమయం, చలన చిత్రాలు, ఫైల్ ట్రాన్స్ఫర్, వర్చువల్ సమావేశాలు, ఈ-లైబ్రరీ, కృత్రిమ మేధ, ఆర్థిక మరియు బ్యాంకింగ్ కార్యకలాపాలు మొదలగు అనేక రంగాలలో విస్తృత ఉపయోగాలు ఉన్నాయి. మానవాళికి అంతర్జాలం గొప్ప వరంగా మారినప్పటికీ, మరో కోణంలో శాపంగా పరిణమించడం విచారకరం. పిల్లలకు కరోనా విధించిన ఆన్‌లైన్ ఈ-తరగతులతో ఉపయోగపడుతున్న స్మార్ట్ ఫోన్‌లు మరో వైపు అశ్లీల అభ్యంతరకర అంతర్జాల మాధ్యమాలు అరచేతిలో అందుబాటులోకి రావడం వారి భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారుతోంది. స్మార్ట్ ఫోన్ వినియోగం దుర్వాసనంగా మారింది. నీలికాంతితో కంటి చూపు దెబ్బతినడం, సమయం వ్యర్థం చేయడం, నేర ప్రవృత్తికి బీజాలు పడడం, ఓపిక నశించడం, అనారోగ్య సమస్యలు, ఏకాగ్రత లోపించడం, సమాజానికి దూరంగా ఒంటరితనం కోరుకోవడం, దురలవాట్లను ప్రేరేపించడం, అశ్లీల సైట్లకు అలవాటు పడడం, పనిలో శ్రద్ధ తగ్గడం, స్థూలకాయ రుగ్మతలు, అనవసర వస్తువులు ఆన్‌లైన్‌లో కొనడం, నిద్రలేమి, సైబర్ నేరాలు మొదలగు విష ప్రభావాలను సమాజం చవిచూడవలసి వస్తున్నది. అంతర్జాల నేరాలను కట్టడి చేయడానికి సైబర్ నేరాల అదుపుకు సంబంధించిన కొత్త చట్టాలు కూడా అందుబాటుకి రావడం చూస్తున్నాం. ఇంటర్నెట్‌ను సురక్షితంగా మానవాళి అభివృద్ధికి వాడుతూ, దుష్ప్రభావాలకు దూరంగా ఉంటూ, సుఖ సంపదలతో వసుదైక కుటుంబాన్ని నిర్మించుకుందాం. అంతర్జాలాన్ని ఆత్మసౌందర్య వికాసానికి వినియోగించుకుందాం. 'ఇంటర్నెట్ ఈజ్ ఫర్ బెట్టర్‌మెంట్' నినాదాన్ని ప్రచారం చేద్దాం.

## తోతాపురి మామిడికాయలు, అరకేజీ బెల్లం..

### సింపుల్‌గా ఇలా ఆవకాయ పెట్టేయండి!



- బెల్లం ఆవకాయను ఇష్టపడే వారు చాలా మందే ఉంటారు. మరి ఈ వంటకం ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందామా!(**బెల్లం ఆవకాయ తయారీకి కావలసినవి:** తోతాపురి మామిడికాయలు ఐదు. బెల్లం అరకేజీ నువ్వులనూనె పావుకేజీఆవాలు పావు కేజీ, కారం కప్పు, ఉప్పు కప్పు, మెంతులు రెండు టీస్పూన్లు, పసుపు రెండు టీస్పూన్లుఇంగువ అరటీస్పూను తొక్కతీసిన వెల్లుల్లి రెబ్బలు కప్పు.**బెల్లం ఆవకాయ తయారీ విధానం** ముందుగా మామిడి కాయలను శుభ్రంగా కడిగి పొడిగా తుడుచుకోవాలి.కాయల్లో జీడి తీసేసి ముక్కలు చేసుకోవాలి. టెంకపైన ఉన్న జీడిపొరను తీసేసి శుభ్రంగా తుడవాలి. ఆవాలు, మెంతులను గంటపాటు ఎండబెట్టి పొడిచేసుకోవాలిఇప్పుడు పెద్ద గిన్నెతీసుకుని ఆవపొడి, పసుపు, మెంతి పిండి, కారం, ఉప్పు వేసి కలపాలి.ఇప్పుడు బెల్లాన్ని సన్నగా తురిమి వేయాలి. దీనిలో ఇంగువ కూడా వేసి చక్కగా కలపాలి.ఇప్పుడు మామిడికాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి చేతితో కలపాలి.తర్వాత కొద్దిగా ఆయిల్ తీసి పక్కనపెట్టి, మిగతా ఆయిల్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పొడి జాడీలో వేసి పైన మిగతా ఆయిల్ వేయాలి. మూడు రోజుల తరువాత పచ్చుడిని ఒకసారి కలపాలి, జాడీలో నిల్వచేసుకోవాలి.

# చలికాలంలో ఈ పండు తింటే ఎన్ని లాభాలో తెలుసా..?

## బరువు తగ్గి, ఇట్టే స్లిమ్ అవుతారు..!

**చలికాలంలో బొప్పాయిని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చల్లటి వాతావరణంలో బొప్పాయి తినడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. అంతేకాదు.. చలికాలంలో వెంటాడే సీజనల్ వ్యాధుల బారి నుండి కాపాడేందుకు బొప్పాయిలో ఉండే మూలకాలు ఆరోగ్యానికి వరంలా పనిచేస్తాయని అంటున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో బొప్పాయి పండు తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.**



బొప్పాయి తినటం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. డెంగీ పేషెంట్లకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. లివర్ సమస్యలు, యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారిస్తుంది. ఎసిడిటీ, ఉబ్బరం, అజీర్తిని తగ్గించడంలో సహాయపడుతుంది. డెంగీ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే ప్లేట్‌లెట్స్ సంఖ్య ఇట్టే పెరుగుతుంది.బొప్పాయి తినటం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. డెంగీ పేషెంట్లకు ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. లివర్ సమస్యలు, యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారిస్తుంది. ఎసిడిటీ, ఉబ్బరం, అజీర్తిని తగ్గించడంలో సహాయపడుతుంది. డెంగీ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే ప్లేట్‌లెట్స్ సంఖ్య ఇట్టే పెరుగుతుంది.బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, ప్రొటీన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పద్ద మొత్తంలో ఉన్నాయి. బొప్పాయి ఆరోగ్యానికి అలాగే చర్మానికి మేలు చేస్తుంది. అందుకే చలికాలంలో ఈ పండును తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి శరీరాన్ని రక్షించుకోవచ్చు. బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, ప్రొటీన్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పద్ద మొత్తంలో ఉన్నాయి. బొప్పాయి ఆరోగ్యానికి అలాగే చర్మానికి మేలు చేస్తుంది. అందుకే చలికాలంలో ఈ పండును తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి శరీరాన్ని



రక్షించుకోవచ్చు.బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నా వారికి బొప్పాయి బెస్ట్ రెమిడీగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి జీవక్రియను పెంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. బొప్పాయి క్యాన్సర్ వంటి తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నా వారికి బొప్పాయి బెస్ట్ రెమిడీగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి జీవక్రియను పెంచడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. బొప్పాయి క్యాన్సర్ వంటి తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.బొప్పాయి గట్ ఆరోగ్యానికి చాలా మంచిది. మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తరిమికొడుతుంది. బొప్పాయి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.




బొప్పాయిలో ఉండే అన్ని మూలకాలు గుండె ఆరోగ్యాన్ని చాలా వరకు బలోపేతం చేస్తాయి.బొప్పాయి గట్ ఆరోగ్యానికి చాలా మంచిది. మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తరిమికొడుతుంది. బొప్పాయి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బొప్పాయిలో ఉండే అన్ని మూలకాలు గుండె ఆరోగ్యాన్ని చాలా వరకు బలోపేతం చేస్తాయి.సీజనల్ వ్యాధులతో పోరాడాలంటే తగిన ఇమ్యూనిటీ పవర్ అవసరం. బొప్పాయిని ఆహారంగా తీసుకోవడంవల్ల శరీరానికి కావాల్సిన శక్తి పుష్కలంగా లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే డెంగ్యూ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే పడిపోయిన ప్లేట్‌లెట్స్ సంఖ్య కూడా పెరుగుతుందని అంటున్నారు.సీజనల్ వ్యాధులతో పోరాడాలంటే తగిన ఇమ్యూనిటీ పవర్ అవసరం. బొప్పాయిని ఆహారంగా తీసుకోవడంవల్ల శరీరానికి కావాల్సిన శక్తి పుష్కలంగా లభిస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే డెంగ్యూ బాధితులు బొప్పాయి ఆకుల రసాన్ని తాగితే పడిపోయిన ప్లేట్‌లెట్స్ సంఖ్య కూడా పెరుగుతుందని అంటున్నారు.

## ఒకప్పుడు ఊరి మధ్యలో ఉన్న అరుదైన ఆలయం

### - ఇప్పుడు నీటి మధ్యలో చేరింది.. ఎలాగో తెలుసా?

**ప్రశాంతమైన వాతావరణం.. చుట్టూ నీరు.. కొండపైన స్వామి.. ఆ స్వామిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. అయితే ఎక్కడికి వెళ్లాలంటే పెద్ద సాహసమే చేయాలి. ఈ దేవుడు చుట్టూ నీరు.. స్వామి వారిని దర్శించుకోవాలంటే బోట్ ఎక్కాల్సిందే..! ఒకప్పుడు గ్రామం మధ్యలో ఉన్న ఈ ఆలయం ఇప్పుడు నీటి మధ్యలో ఉంది. ఎందుకు ఈ ఆలయం.. నీటి మధ్యలో ఉండే ఈ ఆలయం ఎక్కడ ఉందో తెలుసుకుందాం..!**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లిలో కొండపై స్వయంభు వెలిశారు దత్తాత్రేయ స్వామి. 400 ఏళ్ల క్రితం స్వయంభుగా వెలిశారని స్థానికులు చెబుతున్నారు. ఈ అలయానికి ఎంతో చరిత్ర ఉంది. రాహు కేతు శైన అవతారంలో స్వామి వారు దర్శనం ఇస్తున్నారు. ఇలాంటి ఆలయాలు భారత దేశంలో అరుదుగా ఉంటాయి. స్వామి వారు నిద్రించిన విగ్రహంలా ఉంటుంది. పూర్తిగా పడుకుని ఉంటారు. స్వామి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలి వస్తుంటారు. వరదవెల్లి గ్రామంలో ఆలయం ఉంది. ఇక్కడ అందరూ వ్యవసాయం చేసుకుని జీవిస్తుంటారు. స్థానికులతో ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. అయితే ఈ గ్రామం మిడ్ మానేరు కింద పూర్తిగా మునిగిపోయింది.

దాంతో గ్రామం తోపాటు భూములన్నీ ముంపునకు గురయ్యాయి. స్వామి వారు కొండపైన కొలువై ఉండటంతో ముంపు నుంచి బయటపడ్డారు. ఆలయం చుట్టూ నీరు ఉండటంతో భక్తులు స్వామివారిని దర్శించుకోలేకపోయారు. ఎప్పుడైన నీరు తగ్గినప్పుడు స్వామి వారిని దర్శించుకునే వారు. అయితే.. ఇప్పుడు నీరు మొత్తం ఆలయం చుట్టూ చేరడంతో భక్తులు వెళ్ళని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం మూడు ప్రత్యేక బోట్లను ఏర్పాటు చేసింది. బోట్ ద్వారా వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటున్నారు భక్తులు. కాస్తా.. భయం అన్పించినా.. స్వామి వారిని తలుచుకుంటూ దర్శనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే స్వామివారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సిద్ధమవుతోంది. అయితే..ఇక్కడ బ్రిడ్జి నిర్మిస్తే.. స్వామి వారి దర్శనంకు ఎలాంటి ఆటంకాలు ఉండవని అంటున్నారు భక్తులు. బోట్ ద్వారా వెళ్ళి స్వామి వారిని దర్శించుకుంటున్నామని భక్తులు చెబుతున్నారు. నీటి భయం అన్పించిన స్వామి వారిని గుర్తు చేసుకుంటా వెళ్తున్నామని చెబుతున్నారు. ఓ వైపు ప్రకృతి.. మరోవైపు ఆధ్యాత్మిక వాతావరణం ఆకట్టుకుంటుందని తెలుపుతున్నారు. ఇలాంటి ఆలయం దేశంలో ఎక్కడ ఉండదని పురోహితులు అంటున్నారు.

## నోరూరించే కొండ మామిడి.. దీని ప్రత్యేకత ఏమిటంటే?

రాజవొమ్మంగి(అల్లూరి సీతారామరాజు జిల్లా): తూర్పు కనుమ అడవుల్లో ఈ కాలంలో ప్రకృతి సిద్ధంగా విరివిగా కనిపించే కొండమామిడి కాయలు అంటే ఇష్టపడని వారుండరు. ఇవి పక్వానికి వచ్చి పండుగా మారేందుకు మరో 20 రోజులు పడుతుంది. రైతులు సాగు చేసే సాధారణ రకాలకు సంబంధించి దిగుబడి గణనీయంగా పడిపోయింది. కలెక్టర్, బంగినపల్లి, రసాల రకాలకు చెంది కాపు ఏటా కన్నా ఈ ఏడాది బాగా తగ్గింది.

అక్కడక్కడ కలెక్టర్ రకం కాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. అయితే అటవీప్రాంతంలో మాత్రం అడవి మామిడి చెట్లు మాత్రం విరగ్గాశాయి. పక్వానికి రాగానే వాటికవే చెట్ల పైనుంచి నేలరాలతాయి. మంచి సువాసనతో నోరూరించే ఈ పండ్లను తినేందుకు పిల్లలు పెద్దలు ఎంతో ఆసక్తి చూపుతారు.పండ్లు కాయలు ఆకుపచ్చ రంగులోనే ఉండటం వీటి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధంగా లభించే ఈ మామిడి పండ్లకు స్థానికంగా మంచి గిరాకీ. ఏమాత్రం పచ్చిగా ఉన్నా నోట్లో పెట్టలేనంత పుల్లగా వుంటాయి. పీచు ఎక్కువ. గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. వేసవిలో పిల్లలు ఈ చెట్ల కిందనే ఎక్కువ సమయం గడుపుతారు. మండలంలోని కిమ్మిలిగెడ్డ, అమ్మిరేఖల, కొత్తవీధి, లోదొడ్డి తదితర లోతట్టు ప్రాంతాల్లో కొండమామిడి చెట్లకు కొదవలేదు. కిమ్మిలిగెడ్డ సమీపాన రక్షిత అడవుల్లో ఇవి గుబురు గుబురుగా, ఎత్తుగా పెరిగి కనిపిస్తాయి.కొండమామిడి కాయలు ఆవకాయకు బాగుంటాయని చెబుతుంటారు. ఈ కాయలకు టెంక పెద్దది, గుజ్జు పీచు కట్టి ఉన్నందున ముక్కలు బాగా వస్తాయని, పులుపు ఎక్కువ కనుక ఆవకాయ పచ్చడికి శ్రేష్టమని గృహిణులు చెబుతారు. సాధారణ మామిడి రకాలు అందుబాటులో లేని కారణంగా ఈ ఏడాది ఇక కొండమామిడి కాయలపైనే ఆధారపడాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

# వీటిని గుర్తుపట్టారా?

## రోజుకొక్కటి తిన్నారంటే క్యాన్సర్ జన్మలో రాదు





ఆరోగ్యంగా ఉండాలంటే వేలకు వేలు ఖర్చుచేసి ఖరీదైన ఆహారం తీసుకోవల్సిన అవసరం లేదు. రోజూ మన చుట్టూ అందుబాటులో ఉండే సాధారణ పండ్లు, కూరగాయలు కూడా అద్భుతంగా మేలు చేస్తాయి. అటువంటి సాధారణ ఆహారాల్లో సపోటా ముఖ్యమైనది. ధర తక్కువ ఉండటంతోపాటు సామాన్యులు కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి.. రోజూ సపోటా తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్లకు మంచిది. సపోటాలో సహజసిద్ధమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది తగినంత శక్తిని అందిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు రోజూ సపోటా పండును తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. రోజూ సపోటా తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. సపోటాలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్లకు మంచిది. సపోటాలో సహజసిద్ధమైన గ్లూకోజ్ పుష్కలంగా ఉంటుంది. ఇది తగినంత శక్తిని అందిస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు రోజూ సపోటా పండును తింటే ఆ సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. సపోటా పండు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు ఈ పండు తింటే ప్రశాంతంగా నిద్రపోతారు. సపోటా పండును తీసుకోవడం వల్ల వృద్ధాప్య చర్మాన్ని కూడా దూరం చేస్తుంది.సపోటా పండు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు ఈ పండు తింటే ప్రశాంతంగా నిద్రపోతారు. సపోటా పండును తీసుకోవడం వల్ల వృద్ధాప్య చర్మాన్ని కూడా దూరం చేస్తుంది.గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. సపోటా పండ్లు నరాల ఒత్తిడి, బలహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను తింటే కిడ్నీలో రాళ్ల సమస్య తగ్గుతుంది.గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా సపోటా తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. సపోటా పండ్లు నరాల ఒత్తిడి, బలహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. ఈ పండ్లను తింటే కిడ్నీలో రాళ్ల సమస్య తగ్గుతుంది.అధిక బరువు, జుట్టు



రాలడాన్ని తగ్గించడంలో సపోటా బలేగా ఉవయోగవడుతుంది. సపోటా పండ్లు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను అనేక విధాలుగా తగ్గించడంలో సహాయపడతాయి.అధిక బరువు, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సపోటా బలేగా ఉపయోగపడుతుంది. సపోటా పండ్లు శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను అనేక విధాలుగా తగ్గించడంలో సహాయపడతాయి.సపోటాలోని విటమిన్ ఎ ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. సపోటాలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి. సపోటాలోని విటమిన్ ఎ ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. సపోటాలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి.

## మీడియాకు బహిరంగ క్షమాపణలు
# తెలిపిన మోహన్ బాబు

టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపాడు. మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసిన మోహన్ బాబు అతడికి బహిరంగ క్షమాపణలు తెలిపాడు. అనంతరం అతడి కుటుంబాన్ని పరమర్శించి.. ఆయన కుటుంబసభ్యులకు సారీ చెప్పారు. మెహన్ బాబుతో పాటు మంచు విష్ణు కూడా జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసి పరమర్శించాడు. కాగా.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.



## 'బాలీవుడ్ అంటే సిక్స్ ప్యాక్స్‌లు, హాట్ బేబ్స్ అంతే.. పుష్ప 2 లాంటి సినిమాను తీయలేరు': కంగనా రనౌత్



డిసెంబర్ 05న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన పుష్ప 2 సినిమా ఇప్పటికే 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తెలుగుతో పాటు తమిళ్, మలయాళ, హిందీ భాషల్లోనూ అల్లు అర్జున్ సినిమాకు భారీ కలెక్షన్లు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా బాలీవుడ్ గడ్డపై పుష్ప రాజ్ హవా సాగుతోంది. ఇప్పటికే అక్కడి కలెక్షన్లు దాదాపు రూ. 500 కోట్లకు చేరువలో ఉన్నాయి. పుష్ప 2 సినిమా ధాటికి బాలీవుడ్ రికార్డులన్నీ బద్దలైపోయాయి. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ పుష్ప 2 సినిమాపై ప్రశంసలు కురిపించింది బాలీవుడ్ ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్. అదే సమయంలో బాలీవుడ్ సినిమాలను ఏకీ పారేసింది. ఇక్కడ రియాలిటీకి చోటు లేదని తీవ్ర విమర్శలు గుప్పించింది. 'హిందీ చిత్ర పరిశ్రమ వాస్తవికతను గ్రహించలేకపోతోంది. అందుకే సౌత్ చిత్రాలతో సరిపెట్టుకోలేకపోతోంది. బాలీవుడ్‌కు గ్లామర్‌పై మోజు ఎక్కువైంది. చాలా మంది హీరోలు, దర్శకులు సిక్స్ ప్యాక్ అబ్స్, హాట్ బేబ్, బీచ్‌లు, ఐటెమ్ నంబర్‌లను కోరుకుంటున్నారు. వారికి అది సరిపోతుంది. కానీ రియాలిటీ చెక్ చేసుకోవడం లేదు. బాలీవుడ్ నటీనటులు ఒక కంఫర్ట్ జోన్ లోనే ఉంటున్నారు. దానిని దాటి బయటకు రావడం లేదు' అంటూ తనదైన శైలిలో విమర్శలు గుప్పించింది కంగనా.సుకుమార్ తెరకెక్కించిన పుష్ప 2 సినిమాలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించాడు. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించింది. మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్ పాత్రలో మెరిశాడు. అలాగే సునీల్, అనసూయ, జగపతిబాబు, జగదీశ్ ,రావు రమేశ్ , తారక్ పొన్నప్ప తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల ఒక ప్రత్యేక పాటలో కనువిందు చేసింది.




# విడుదల తేదీ ప్రకటించిన అనుష్క 'ఘాటి'..




అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది.ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# దర్శకుడిగా ఆయనే స్ఫూర్తి



దర్శకుడిగా ఎందరికో స్ఫూర్తినిచ్చారు రాజమౌళి. మరి ఆయనకు స్ఫూర్తినిచ్చింది ఎవరు? అనే విషయం మాత్రం చాలామందికి తెలియదు. డైరెక్టర్ కె.రాఘవేంద్రరావు ప్రభావం తనపై ఉందని పలు సందర్భాల్లో రాజమౌళి చెప్పారు. అలాగే ఆయన్ని ప్రభావితం చేసిన దర్శకుడు వేరొకరున్నారు. ఆయనే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీరామారావు. ఇటీవల ఓ టాక్‌షోలో ఈ విషయాన్ని వెల్లడించారు రాజమౌళి. 'సినీ దర్శకుడిగా నేను ఎక్కడినుంచి స్ఫూర్తి పొందానో చెప్పడం కష్టం. చిన్నప్పట్నుంచీ చదివిన పుస్తకాలు, చూసిన సినిమాలు, కుటుంబంలోని వ్యక్తులతో జరిగిన చర్చలు. ఇవన్నీ లావాగా మారి నాలోని సృజనను రగిలించి ఉండొచ్చు. ముఖ్యంగా నేను నందమూరి తారక రామారావుగారి వీరాభిమానిని. ఆయన సినిమాలు చిన్నప్పట్నుంచీ ఎక్కువగా చూసేవాడ్ని. అందరికీ ఆయన మహానటుడిగానే ఎక్కువగా తెలుసు. కానీ ఆయన మహా దర్శకుడు కూడా. తనకు తెలిసిన విషయాన్ని జనం మెచ్చేలా మార్చగలననే నమ్మకం ఆయన దర్శకత్వంలో పుష్కలంగా కనిపిస్తుంది. అందుకే దర్శకుడిగా క్లాసిక్స్ తీశారు. ఆయన ప్రభావం కూడా నాపై ఉంది' అని తెలిపారు.

# మేకప్‌కే 4గంటలు పట్టేది!



రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పాన్ ఇండియా చిత్రం 'గేమ్ ఛేంజర్' జనవరి 10న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. దిల్‌రాజు నిర్మాత. ఈ సినిమాలో సీనియర్ నటుడు శ్రీకాంత్ ముఖ్య పాత్రను పోషించారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'దర్శకుడు శంకర్‌తో పనిచేయాలని ప్రతి ఆర్టిస్టు కోరుకుంటాడు. ఈ సినిమాతో నాకు ఆ అదృష్టం దక్కింది. ఇందులో నేను సీఎం పాత్రను పోషించా. లుక్‌పరంగా ప్రోస్థటిక్ మేకప్‌తో కనిపిస్తా. నేను ఇప్పటివరకు ఆ తరహా మేకప్ వేసుకొని నటించలేదు.మేకప్‌కే నాలుగు గంటల టైమ్ పట్టేది' అన్నారు. ఈ సినిమాలో తన పాత్ర డిఫరెంట్ షేడ్స్‌తో సాగుతుందని, ఎన్నో సస్పెన్స్‌లతో థ్రిల్‌ని పంచుతుందని, కథాగమనంలో చాలా కీలకంగా ఉంటుందని శ్రీకాంత్ తెలిపారు. 'గోవిందుడు అందరివాడే' చిత్రంలో రామ్‌చరణ్‌తో కలిసి నటించానని, ఇప్పుడు తను నటనలో మరింత పరిణితి సాధించి గ్లోబల్ స్టార్‌గా ఎదిగాడని, రామ్‌చరణ్ పోషించిన అప్పన్న పాత్రను చూస్తే అందరూ షాక్ అవుతారని చెప్పారు. డేట్స్ సర్దుబాటు కానీ కారణంగానే 'గేమ్ ఛేంజర్' షూటింగ్ ఆలస్యమైందని,నిర్మాత దిల్‌రాజు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను తెరకెక్కించారని శ్రీకాంత్ పేర్కొన్నారు.

# బచ్చలమల్లి హిట్ గ్యారెంటీ



'ఈ సినిమా టీజర్ చూసి నరేష్‌కి ఫోన్ చేశా. తప్పకుండా హిట్ అవుతుందని చెప్పాను. ఈ సినిమా కోసం ఏదైనా చేయాలనే తపనతో ఈవెంట్‌కు వచ్చాను. ట్రైలర్‌ను లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది' అన్నారు హీరో నాని. శనివారం జరిగిన 'బచ్చలమల్లి' చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్లరి నరేష్ కథానాయకుడిగా సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 20న విడుదల కానుంది. వర్షంలో అల్లరి నరేష్ అపస్మారక స్థితిలో పడివున్న సీన్‌తో ట్రైలర్ ఆసక్తికరంగా మొదలైంది.బచ్చలమల్లిగా నరేష్ బోల్డ్, రగ్గడ్ క్యారెక్టర్‌లో సరికొత్త మేకోవర్‌తో కనిపించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. దర్శకుడు సుబ్బు తాను నటించిన 'మజ్ను' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడని, అద్భుతమైన ప్రతిభావంతుడని, ఈ కథను రియలిస్టిక్‌గా తెరకెక్కించాడని ప్రశంసించారు. అల్లరి నరేష్ మాట్లాడుతూ 'నానితో 16 ఏళ్లుగా అనుబంధం కొనసాగుతున్నది. నేను ఫెయిల్యూర్స్‌లో ఉన్నప్పుడు ధైర్యాన్నిచ్చాడు. దర్శకుడు సుబ్బు ఎంత అద్భుతంగా కథ చెప్పాడో అదే క్లారిటీతో సినిమా తీశాడు' అన్నారు. ఈ సినిమాలో నరేష్ పాత్ర మరో స్థాయిలో ఉంటుందని దర్శకుడు సుబ్బు మంగాదేవి చెప్పారు. ఈ క్రిస్మస్‌కి బచ్చుమల్లి మోత మోగిస్తాడని నిర్మాత రాజేష్ దండా ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాస్‌తో బన్నీ మీటింగ్.. ఈ అంశాలపై చర్చ

ఇది మెగా మీటింగ్.. బాస్‌తో బన్నీ మీటింగ్.. మెగాస్టార్ చిరంజీవిని ఆయన నివాసంలో కలిశారు అల్లు అర్జున్. స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ కుటుంబ సమేతంగా చిరంజీవి ఇంటికి వెళ్లారు. సంధ్య థియేటర్ ఘటనలో శుక్రవారం అరెస్టైన బన్నీ శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. శనివారం రోజంతా టాలీవుడ్ ప్రముఖులు, రాజకీయ నేతల పరామర్శలతో బిజీగా ఉన్నారు. శనివారం మేనత్త సురేఖ వచ్చి అల్లు అర్జున్‌తో మాట్లాడారు. ధైర్యం చెప్పారు. ఇక ఆదివారం బన్నీయే మెగాస్టార్ ఇంటికి వెళ్లి.. మావయ్యని కలిసి తాజా పరిణామాలన్నింటిపైన మాట్లాడారు. అల్లు అర్జున్%ా% చిరు నివాసంలో దాదాపు గంటసేపు గడిపి పలు అంశాలపై మాట్లాడినట్లు తెలిసింది. అరెస్ట్ అయినప్పటి నుంచి బన్నీకి మెగా ఫ్యామిలీ నుంచి సపోర్ట్ లభించింది. కేసు నమోదైన రోజే బన్నీకి మద్దతుగా నిలిచారు చిరంజీవి. అల్లు అర్జున్ అరెస్ట్ అయిన తర్వాత హుటాహుటిన బన్నీ ఇంటికి వచ్చి వివరాలు తెలుసుకున్నారు. తన షూటింద్ రద్దు చేసుకుని.. అల్లు అరవింద్ సహా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకున్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలనుకున్నా పోలీసులు వద్దని సూచించడంతో ఆగిపోయారు. దీంతో కృతజ్ఞతగా ఆదివారం బన్నీ స్వయంగా మెగాస్టార్ ఇంటికి వెళ్లారు. కాగా పుష్ప-2 పాన్ ఇండియా స్థాయిలో సూపర్ హిట్ అవడంతో.. బన్నీకి శుభాకాంక్షలు తెలిపారు చిరు. అయితే బన్నీ వెళ్లిన సమయంలో చరణ్ ఉపాసన దంపతులు పనులు నిమిత్తం ఇంట్లో లేరని తెలిసింది.

